# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 13, మార్చి 2026 16 పేజీలు





2వ పేజీలో...

## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమావేశం



2 లో..


# పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న.. ప్రభుత్వం

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త: పేదింటికలను ప్రభుత్వం సహకారం చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని నంచర్ల గ్రామంలో సాయిళ్ళ సూరమ్మ ముని లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంకు మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరై రిబ్బన్ కటింగ్ చేసి గృహప్రవేశం చేయించారు. సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ పేదల ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ తో మాత్రమే సాధ్యమని, గతంలో వైయస్సార్ ప్రభుత్వం ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మాత్రమే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఇచ్చి అవి పూర్తి కావడానికి ఎక్కడా రాజీ పడకుండా అధికారుల సమన్వయంతో నేరుగా లబ్ధిదారులు ఖాతాలో చెక్కులు జమ చేస్తూ పేదల ఇంటి నిర్మాణం చేసుకోవడానికిసహకారం చేస్తుందన్నారు.

తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మాత్రమే పేదలు ఇల్లు నిర్మాణం చేసుకోవడానికి రూ. 5 లక్షలు ఇస్తున్నామని, రాబోవు కాలంలో అర్హులందరిని గుర్తించి ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నెలలోపు పూర్తి చేసే విధంగా లబ్ధిదారుల తో అధికారులు సమన్వయం చేసుకొని ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించాలన్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ముందు కళ్యాణ మండపం, వంటశాల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎద్ల శ్యామ్ సుందర్ రెడ్డి ,హౌసింగ్ పీడీ ప్రసాద్, ఏఈ జ్యోతి ,పంచాయతీ కార్యదర్శి నవీన్

# బలహీనులపై.. బండ భారం!



- యుద్ధ వాతావరణంలో గ్యాస్ ధరలను పెంచిన కేంద్రం
- గృహ వినియోగ దారులపై రూ. 60,వాణిజ్య అవసరాలపై రూ.114 పెంపు
- బుక్ చేసిన తర్వాత 45 రోజులకు సిలిండర్
- ధరల పెంపుపై సమాన్యులకు భారం
- గ్యాస్ కొరత తీర్చాలి..

ప్రభాతవార్త కోనరావుపేట

బడుగు బలహీన వర్గాలపై బండ పడినట్లయింది. ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పేదలకే ఇబ్బందులు ఏర్పడే అవకాశాలున్నాయి. వినియోగదారులకు రూ.60లు, వాణిజ్య ఆవ సరాలకు రూ. 114లు పెంచారు. ఒక వైపు పేరిగిన నిత్యవసర ధరలు తగ్గించాలని ప్రజలు, కార్మిక సంఘాలు ఉద్యమాలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సాక్షిగా గ్యాస్ ధరలు పెంచడంతో మహిళ సంఘాలు ప్రజా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి వంటగ్యాస్ ధరలకు రెక్కలొచ్చాయి. అదును చూసి కేంద్రం గ్యాస్ ధరలు పెంచింది . కమర్షియల్ గ్యాస్ డొమెస్టిక్ గ్యాస్ పైనా

2 లో..



2 లో..

# ప్రశాంతతతోనే విజయీభవ..

- వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం
- సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు
- వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయుల ప్రత్యేక దృష్టి
- ఈనెల 14 నుండి ఏప్రిల్ 14 వరకు పదవ తరగతి పరీక్షలు
- జిల్లాలో 68 పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 12,693 మంది విద్యార్థులు

## పదిలో ఉత్తమ ఫలితాలకై పలు ప్రణాళికలు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమమైన మార్కులు సాధించాడనికి గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు నెల రోజులపాటు పరీక్షలు నిర్వహించి ఒక్కొక్క సబ్జెక్టుకు మూడు నుండి ఐదు రోజులు సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడానికి

# బలహీనులపై బండ భారం!

## మొదటి పేజీ తరువాయి..

వడ్డించింది. ఏకంగా ఒక్కో డొమెస్టిక్ బుడ్డిపై రూ.600, కమర్షియల్ పై రూ.110 పెంచింది. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ సిలిండర్ గుది బండగా మారింది. జిల్లాలో కోట్లల్లో భారం పడనుంది దీని ప్రభావం పలు రంగాలపై పెను భారం పడుతుంది . ఇరాన్ అమెరికా యద్ధం నేపథ్యంలో ధరలు పెరిగినట్లు చెబుతున్నారు.డొమెస్టిక్ బండ రూ.965కు పెంపు..కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక గ్యాస్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. మోదీ అధికారంలోకి వచ్చే నాటికి గ్యాస్ సిలిండర్ ధర రూ 410 ఉంది. ఇప్పుడు రెండు రెట్లు దాటిపోయింది. గృహవినియోగ సిలిండర్(14.5 కేజీలు) ధర రూ.907. ఉంది తాజాగా ఒక్కో సీలిండర్ రూ.60 పెంచుతున్నట్లు ప్రకటించడంతో ఇది కాస్తా రూ.907.20కి పెరిగింది. ఇక కమర్షియల్ సిలిండర్(10 కేజీలు)పై రూ. 116 పెంచడంతో రూ. 2070 పెరగనుంది . పెరిగిన ధరలు ఇప్పటికి అమల్లోకి వచ్చాయి. ఉజ్వల పథకానికి మాత్రం మినహాయింపు ఇచ్చారు.ఏటా కోట్లలో భారం.ఒక్కో కుటంబం నుంచి రెండు నెలలకు ఒక బుడ్డిని వినియోగిస్తుంటుంది. సగటున ఏడాదికి ఆరు సిలిండర్లుఉపయోగిస్తున్నారూ ఒక్కో ఫ్యామిలి పై ఏడాదికి రూ.360 అదనంగా భారం పడుతుంది. అంటే జిల్లాలో కోట్లలో భారం పడనుంది. భారీగా పెరుగడంతో బతుకు ఎలా అని జనం ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ సబ్సిడీ అంతంతే..! ప్రభుత్వం అంతంత మాత్రంగానే అమలు చేస్తున్నాయి. 2014 కంటే ముందు గ్యాస్ సబ్సిడీ విధానం లేదు. తిరిగి వాచ్చే విధానానికి శ్రీకారం చుట్టింది.ఇప్పుడు ఒక్కోసిలిండర్ పై తక్కువగా రూ. 40 సబ్సిడీ ఇస్తున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ సైతం కొందరికి దక్కుతున్నది. మరికొందరి ఖాతల్లో డబ్బులు వేయకుండా మొండి చెయ్యి చూపిస్తున్నది. హోటళ్లు, టిఫిన్ సెంటర్లపై ప్రభావం..గ్యాస్ సిలిందర్ ధర పెంపుతో అన్ని రంగాలపై ప్రభావం చూపుతుంది. సామాన్యులు సిలిండర్ కొనలేని పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు కట్టెల పొయ్యి పొగలతో అనారోగ్యంపాలైన గృహినిలు గ్యాస్ రావడం తో బాధ నుంచి తప్పించుకున్నారు. ఇప్పుడు సిలిండర్ ధర పెంపుతో మళ్లీ కట్టెల పొయ్యి పెట్టాల్సి వస్తుందేమోనని పేదలు ఆందోళన చెందుతున్నారు. గ్యాస్ పెంపుతో హోటళ్ల టిఫిన్ సెంటరు తదితర చిరు వ్యాపారుపై తీవ్ర ఎఫెక్ట్ పడనుంది. దీంతో ఆయా ఉత్పత్తులపై భారం పడటంతో రేట్లు పెరగను న్నాయి. మళ్లీ సామాన్యుడిజేబు చిల్లు పడతుంది. నెలవారిఖర్చులు కూడా పెరిగిపోనున్నాయి. రోజురోజుకు ధర పెంచడంతో బడుగు బలహీన వర్గాల పేదల. బతుకులకు గుది బండగా మారుతున్నాయి. ఎన్నికలకు ముందు మాయమాటలు చెప్పే నాయకులు పేదల బతుకుల గురించి ఆలోచించాలి. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించి కేంద్రం వెంటనే గ్యాస్ కొరత లేకుండా చేయాలని జిల్లా ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు సామాన్యులు ఎలా బతికేది. కాకరకాయల మంజుల మాజీ సర్పంచ్.ధరలు అడ్డగోలుగా పెరుగుతే సామాన్యులకు ఇల్లు గడవడం భారంగా మారుతుంది. ఇంట్లో వాడుకునే గ్యాసై రూ.60, వాణిజ్య గ్యాస్ పై రూ.115 ధరలు అడ్డగోలుగా పెంచితే ఎలా బతకాలి పేదోడి మీద బారం చేయకుండా పెంచిన ధరల్లో రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. రూ. 500 సిలిండర్ ఇస్తానని చెప్పిన హామీని అమలు చేయాలి.

# ప్రశాంతతతోనే విజయీభవ..

## మొదటి పేజీ తరువాయి..

మంచి అవకాశాలు ఉన్నాయి. జగిత్యాల జిల్లాలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడానికి ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో కూడా సబ్జెక్టుల వారిగా ప్రత్యేక తరగతులు నిర్వహించడం తోపాటు వెనుకబడిన విద్యార్థుల కోసం, సబ్జెక్టుల ఉపాధ్యాయులను నియమించి స్పెషల్ కాసులు ఏర్పాటు చేయడం తోపాటు ప్రతి వారం విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా పరీక్షలు నిర్వహించడం ఏఏ విద్యార్థి కి ఎన్ని మార్కులు వస్తున్నాయి తక్కువ మార్కులు రావడానికి కారణం ఏమిటి తెలుసుకోవడం తోపాటు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి విద్యార్థి ఉన్నత మార్కులు సాధించడానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శించడం జరిగింది. అందులో భాగంగా పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు మధ్యాహ్న భోజనం ప్రభుత్వ నిబంధన ప్రకారం పెడుతున్నారా లేదా అని పరిశీ లించడంతోపాటు క్లాసు రూమ్లోకి వెళ్లి విద్యార్థుల పక్కన కూర్చోవడం సబ్జెక్టు వారీగా పలు విషయాలు అడగడంతో పాటు క్లాస్ రూములు సబ్జెక్టు వారిగా బోర్డుపై రాసి పాఠాలు చెప్పి విద్యార్థులు వెనుక బడి ఉన్నారా సక్రమంగా చదువుతున్నారా లేదా అని తెలుసుకున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయి.అంతేకాకుండా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ సంవత్సరం ఉత్తమ మార్కులు సాధించాలని జిల్లా విద్యాధికారి రాముకు తెలుపడంతో పాటు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని వెనుకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఏర్పాటు చేయాలని సాయంత్రం వేళలో అల్పాహారం అందజేయాలని ఆదేశించి విద్యార్థులు ఎలా చదువుతున్నారు వారి రిపోర్టులు తెప్పించుకోనీ విద్యాశాఖ అధికారులతో విద్యార్థులతో జూమ్ యాప్ ద్వారా సమావేశాలు నిర్వహిస్తూ ఉన్నాడు. ..

### జిల్లాలో 221 ఉన్నత పాఠశాలలు...

జిల్లాలోని ఆయా మండలాల్లో 221 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. 12,693 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో బాలురు 6,384 మంది, బాలికలు 6,309 మంది హాజరుకానున్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 12,213 మంది, తెలుగుమీడియం విద్యా ర్థులు 308మంది, ఉర్దూ మీడియం విద్యార్థు లు 270 మంది పరీక్షలకు హాజరుకానున్నారు.ప్రైవేట్ గా ఆఫీసు కట్టి ఎక్సమ్ రాసే విద్యార్థులు 59 మంది ఉన్నారు. మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు పరీక్షకు హాజరుకావడానికి ఒక నిమిషం ఆలస్యమైన అనుమతించాలని ఈ సంవత్సరం ప్రభుత్వం విద్యార్థులకు అవకాశం కల్పించింది.

### జిల్లాలో 68 పరీక్ష కేంద్రాలు..

పదోతరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు గాను విద్యాధికారులు ఇప్పటికే తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలో ఎగ్జామిషన్ జోన్లు 14, పరీక్ష కేంద్రాలు 68గా గుర్తించారు. వీటిలో ఏ కేటగిరిలో 25, బీకేటగిరిలో 21, సీకేటగిరిలో 22 కేంద్రాలున్నాయి. ప్రశ్నాపత్రాల భద్రతకు ఆయా మండల కేంద్రాల్లో పోలీస్ స్టేషన్లను గుర్తించారు. జిల్లాలో 68 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 68 మంది డిపార్ట్మెంట్ అధికారులను నియమించారు. ఐదుగురు అదనపు డిపార్ట్మెంట్ అధికారులు, ఫ్లైయింగ్ స్కార్డు నలుగురు, కస్టోడియన్స్ 20 మందిని నియమించారు. అలాగే 725 మంది ఇన్విజిలేటర్లు పదో తరగతి పరీక్షల విధులను నిర్వహించనున్నారు. 10వ తరగతి విద్యార్థుల సలహాలు సూచనలకు సంబంధించి జిల్లాకు హెల్ప్ లైన్ నంబర్ 9494780085ను ఏర్పాటు చేశారు.వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడంతో పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో పూర్తిస్థాయి మౌలిక వసతులతో పాటు మంచినీటి సౌకర్యం, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు వైద్య సిబ్బంది తో పాటు పరీక్ష కేంద్రాల్లో వెలుతురు వచ్చేలా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు..నేను మంచి మార్కుల సాధిస్తాను, ధైర్యంతో పరీక్షలు రాయాలి.లీడ్ ఇండియా రాష్ట్ర శిక్షణ సమన్వయకర్త తాడూరి శ్రీనివాస్ ఆచార్య..ప్రతి విద్యార్థి 6 సూత్రాలు పాటించాలి1 మొదట ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి, నీరు. ఇది మీ శరీరానికి మరియు మెదడుకు చురుకుదనం మీరు చాలా అవసరం రోజుకు కనీసం 8 నుండి 10 గ్లాసుల నీరు తాగడం పొలంపొలం వలన ఏకగ్రత. జీర్ణ క్రియ మరియు శక్తి మెరుగవుతాయి 2 నిద్ర. మంచి నిద్ర మీ మెదడుకు బ్యాటరీల పని చేస్తుంది రోజుకు6 నుండి 8 గంటల నిద్ర వలన మీరు చదివింది గుర్తుండడం మీలో ఒత్తిడి తగ్గడం వలనమే మేదస్సు చురుగ్గా పనిచేస్తుంది3 సమతులా ఆహారం మంచి ఆహారం మీ శక్తికి ఇంధనం లాంటిది. పండ్లు కూరగాయలు ప్రోటీన్లు మరియు సంపూర్ణ ధాన్యాలతో కూడిన సముతుల హారం మీ శరీరాన్ని బలంగా ఉంచుతుంది. పరీక్షల సమయంలో జంక్ ఫుడ్ మరియు మిఠాయిలు తీసుకోవడం వలన మీ మీ మేధస్సు చురుకుదనం కొంత మేర కు తగ్గే అవకాశం ఉంది.4 వ్యాయామం శారీరక చురుకుదనం చాలా అవసరం రోజుకి 20 నుండి 30 నిమిషాలు నడక యోగ వలన రక్తప్రసరణ మెరుగవుతుంది వ్యాయామం వలన మీలో ఎండార్ఫిన్ హార్మోన్ విడుదలై మీరు ఆనందంగా చక్కగా చదువుతారు5 శ్వాస మీద ధ్యాస ఉంచడం వలన మనసు ప్రశాంతంగా ఉంటుంది మరియు మెదడుకు ఆక్సిజన్ పట్ల సరఫరా విసర్జన ధర్మం పెరుగుతుంది ఇది మీలో పరీక్షల పట్ల భయాన్ని తగ్గించి ఏకాగ్రత పెంచుతుంది6 విసర్జన ధర్మం మంచి జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి చాలా ముఖ్యం మన శరీరంలోని వ్యర్థ పదార్థాలను బయటకు పంపడం చాలా ముఖ్యం పండ్లు కూరగాయలు ఫైబర్ లాంటి పదార్థాలు తీసుకోవడం వలన జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది తద్వారా శరీరం శక్తివంతంగా తయారవుతుంది..విద్యార్థులు నిర్భయంగా పరీక్షలు రాయాలి..30 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి రావాలిపక్కాగా పరీక్షల నిర్వహణ.. రాము, జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారిపదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ధైర్యంతో నిర్భయంగా పరీక్షలు రాయాలని పరీక్షా కేంద్రానికి 30 నిమిషాల ముందే రావాలని, పరీక్ష హాలులో ఎలాంటి టెన్షన్కు గురువు కాకుండా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని, సమయం పూర్తి అయ్యేవరకు పరీక్ష కేంద్రాలలో ఉండి అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని పేర్కొన్నారు. అలాగేపదో తరగతివార్షిక పరీక్షలను పక్కాగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేశాం. చదువులో వెనకబడిన విద్యార్థుల కోసం జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మూడు నెలలుగా అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పిస్తున్నాము. ఈసారి రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు వస్తుందని అనుకుంటున్నామని అనుకున్న లక్ష ్యం మేర ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం అన్నారు

# పేదింటి కల సాకారం చేస్తున్న ప్రభుత్వం...

## మొదటి పేజీ తరువాయి..

కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్ ,డైరెక్టర్లు శ్రీనివాస్, చాట్ల విజయభాస్కర్ ,చెట్ల కిషన్ శ్రీరామ్ అంజయ్య ,సర్పంచులు మోకినపల్లి గోపాల్, రమేష్ నాయక్, వార్డు సభ్యులు మేక రాయమల్లు, తడగొండ శ్రీలత , సంకినపల్లి రాధా ,పచ్చిమట్ల భాగ్య ,అక్కెం గంగాధర్ సాయిళ్ళ రాకేష్, మాజీ సర్పంచులు గోలి మహేందర్రెడ్డి, కుంటాల అంజయ్య, నాయకులు దీకొండ మహేందర్, బొడ్డు రమేష్, బుర్ర తిరుపతి, రమేష్, అనిల్ లింగాల తిరుపతి ,కుంటాల విష్ణు, కొత్తూరు విష్ణు, కుంటాల బాబు , ముంజ మధుకర్, దుర్గాప్రసాద్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## మొదటి పేజీ తరువాయి..

నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ఈ నెల14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. 7,317 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేందుకు 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షలు కొనసాగే సమయంలో సమీప జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష జవాబు పత్రాలను ప్రశ్నపత్రాలను తరలించే సమయంలో పటిష్ఠ బందోబస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష జరుగుతున్నంత సేపు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు.విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష సమయం అనుకూలంగా తగినంత బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు . ప్రతి పరీక్ష కేంద్రంలో వసతులను ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎం ను అందుబాటులో ఉంచి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ చంద్రయ్య, డీటీఓ నవీన్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, ఆర్టీసీ, పోస్టల్, వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నివారణతో పాటు నేరాలను త్వరితగతిన ఛేదించాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త**

సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ , పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు.సివిల్ మరియు భూ వివాదాలపై అనుసరించాల్సిన ప్రామాణిక విధానాలు (ఎస్ ఓ పి) పై పోలీస్ అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై నమోదైన పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించి బాధితులకు డబ్బులు తిరిగి అందేలా బ్యాంకు ఖాతాలను డీఫ్రీజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాబోయే నేషనల్ లోక్ అదాలత్ (మార్చి 28, 2026) సందర్భంగా పరిష్కరించగల కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే జిల్లాల మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు. దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున చేపట్టవలసిన కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రణాళికను చేపట్టిందని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం, నేరాలను నియంత్రించడం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇటీవల జరిగిన మహాశివరాత్రి, ధర్మపురి బ్రహ్మోత్సవాలు, పెద్దపూర్ జాతర వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ గారు తెలిపారు. అదే స్ఫూర్తితో రానున్న రంజాన్, శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## యూజీడీ పనులపై అవినీతి ఆరోపణలు

### విచారణ పూర్తయ్యే వరకు బిల్లులు నిలిపివేయాలి

### సిపిఐ కార్పొరేటర్ మార్కపురి సూర్య



గోదావరిఖని, ప్రభాతవార్త: నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి విచారణ జరిపి, విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత బిల్లుల చెల్లింపులు నిలిపివే యాలని సిపిఐ 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీకు వినతిపత్రం సమర్పించారు.ట్రాన్స్ ఫర్ డ్యూటీ నిధుల కింద రూ.13 కోట్ల 70 లక్షలతో చేపట్టిన యూజీడీ పనులను ఏడు ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలిచారని సూర్య పేర్కొన్నారు. అయితే టెండర్ ప్రక్రియలో కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి 0.5 నుంచి 1.5 శాతం తక్కువ ధరలతో పనులు దక్కించుకున్నట్లు ఆరోపించారు. ఈ వ్యవహారంలో కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై భారీ అవినీతికి పాల్పడ్డారని అనుమానం వ్యక్తం చేశారు.టెండర్ నిబంధనల ప్రకారం ఆర్‌సీసీ పైపులతో నాణ్యమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాల్సి ఉన్నప్పటికీ, పనుల్లో నాణ్యత పాటించలేదని సూర్య విమర్శించారు. ఆర్‌సీసీ పైపులకు బదులుగా మట్టి పైపులు ఉపయోగించి నాసిరకం పనులు చేపట్టారని ఆరోపించారు. సీడీఎంఏ నిబంధనల ప్రకారం ట్రాన్స్ ఫర్ డ్యూటీ నిధులను కార్మికుల జీతభత్యాలు, అత్యవసర మున్సిపల్ అవసరాలకు వినియోగించాల్సి ఉండగా, వాటిని యూజీడీ పనులకు మళ్లించడం ప్రశ్నార్థకమని అన్నారు. ఈ ప్రక్రియలో ప్రభుత్వానికి, కార్పొరేషన్‌కు ఆర్థిక నష్టం కలిగిందని పేర్కొన్నారు.అందువల్ల యూజీడీ నిర్మాణాలపై క్వాలిటీ కంట్రోల్ విభాగంతో సమగ్ర పరిశీలన చేపట్టాలని, అవినీతికి పాల్పడిన అధికారులపై, కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూర్య డిమాండ్ చేశారు. విజిలెన్స్ విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత బిల్లుల చెల్లింపులు నిలిపివేయాలని కూడా సూచించారు.విచారణకు ముందే బిల్లులు చెల్లిస్తే భవిష్యత్తులో శాఖాపరమైన, న్యాయపరమైన చర్యలు తప్పవని అధికారులకు సూర్య హెచ్చరిక జారీ చేశారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి..నిందితుడి అరెస్ట్

చందుర్తి ప్రభాతవార్త : మైనర్ బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకుని, లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసాల వేణు కుమార్ (36) వృత్తిరీత్యా ఏసీ మెకానిక్ హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. ఇతను ఒక మైనర్ బాలికను ప్రేమ, పెళ్లి పేరుతో మాయమాటలు చెప్పి నమ్మించి, ఆమెపై శారీరక దాడికి పాల్పడ్డని ఎస్సై జిల్లెల రమేష్ తెలిపారు,బాధితురాలి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో నిందితుడిపై కిడ్నాప్, పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి కేసు దర్యాప్తులో భాగంగా గురువారం నిందితుడు వేణు కుమార్‌ను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచగా జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ఎ. శ్రీనివాసులు తెలిపారు, ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళలు, మైనర్ బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా లేదా అరాచకాలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## యువతిని గర్భవతిని చేసిన వ్యక్తి అరెస్ట్

వేములవాడ, ప్రభాతవార్త: వేములవాడలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేసే గుగ్గిళ్ల పావన్ కళ్యాణ్‌ను అరెస్ట్ చేసినట్లు ఎస్‌డిపిఓ ఎ.శ్రీనివాసులు తెలిపారు. రత్నంపేట గ్రామానికి చెందిన పావన్ కళ్యాణ్ ప్రస్తుతం వేములవాడలోని సాయి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఇతనికి ఇప్పటికే వివాహం జరిగి ఇద్దరు పిల్లలున్నారు. అదే ఆసుపత్రిలో పని చేసే తన సహచర ఉద్యోగికి ప్రేమ పెళ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి, శారీరకంగా వాడుకొని ఆమె గర్భవతి కావడానికి కారణమయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితున్ని గురువారం అరెస్ట్ చేసి జుడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌డిపిఓ ఎ.శ్రీనివాసులు వెల్లడించారు.

## వంగపల్లి క్రాస్ రోడ్ వద్ద గొర్రెపిల్ల బలితో కలకలం

**కమలాపూర్-ప్రభాత వార్త:**వంగపల్లి, హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి క్రాస్ రోడ్ వద్ద రోడ్డుపైనే గుర్తు తెలియని వ్యక్తులు ఒక గొర్రెను కోసి తల, మొండెంను వేరు చేసి వదిలేశారు. అలాగే పసుపు, కుంకుమ, నిమ్మకాయలను కవర్లో పెట్టి కొబ్బరికాయలు కొట్టి రోడ్డుపైనే ఉంచిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఈ దృశ్యాన్ని చూసిన ప్రయాణికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మూఢనమ్మకాలతో ఈ పని చేసి ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై అధికారులు దర్యాప్తు చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఇలాంటి ఘటనలు జరగడం సామాజిక వ్యవస్థకు మంచిది కాదని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మూఢనమ్మకాలకు, అహేతుక చర్యలకు తావు లేకుండా చూడాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## *ఆదర్శ గ్రామ సందర్శనకు వెళ్లిన గూడెం పాలకవర్గం*

ఓదెల, ప్రభాతవార్త:



తెలంగాణలోని వరంగల్ జిల్లాలో ఉన్న గంగదేవిపల్లి గ్రామం దేశానికే ఒక దిక్సూచి. ఒక సామాన్య గ్రామం ఎలా ఆదర్శ గ్రామంగా మారిందో తెలుసు కోవడానికి గురువారం ఓదెల మండలంలోని గూడెం గ్రామ సర్పంచ్ చిట్ల రాములు తన పాలక వర్గ సభ్యులతో కలిసి ఆదర్శ గ్రామ పర్యటనకు బయల్దేరారు ఈ పర్యటన ఉద్దేశం, ఆ గ్రామం సాధించిన విజయాలు అభివృద్ధి మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా మార్చడానికి నిర్మల్ పురస్కార్ అవార్డు తీసుకురావడమే లక్ష్యంగా ఈ పర్యటనకు వెళ్లడం జరుగుతుంది గ్రామ సర్పంచ్ చిట్ల రామ్ తెలిపారు సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ బుడిగె కుమారస్వామి, వార్డు సభ్యులు తిప్పారపు అభిలాష్, కర్ర శ్రీధర్, బుడిగే లక్ష్మణ్, వీరముష్టి వెంకటస్వామి ఉన్నారు.

## గనికార్మికులకు మజ్జిగ అందించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త: జిడికె 11 ఇంక్లైన్ గనిలో పనిచేస్తున్న కార్మికులు వేసవి తీవ్రత కారణంగా త్వరగా అలసటకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కోరారు. గనిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా గనికార్మికులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గనిలో తాగునీరు, శీతల పానీయాల సరఫరా వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గని ప్రతినిధి వాసర్ల జోసెఫ్, శాఖ కార్యదర్శి పల్లె సురేందర్, మాసాడి సాయి చరణ్, నాయకులు ఆకారపు వంశీ, తోట తిరుపతి పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇచ్చి ఆర్ ఎంపీ డాక్టర్‌ను దోచుకున్నారు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఎల్ యం డి పోలీస్ స్టేషన్ పరిధిలో దాడి ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలం లోని నేదునూర్ గ్రామానికి వెళ్లి తిరిగి గన్నేరువరం మండలం గుండ్లపల్లి క్రాస్ రోడ్ లోని ఇంటికి వస్తున్న ఆర్ ఎం పీ డాక్టర్ తమ్మనవేణి కొమురయ్య గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు లక్ష్యంగా చేసుకున్నారు. దారిలో లిఫ్ట్ అడిగిన ఒక వ్యక్తి బైక్ వేగం తగ్గించగానే కొమురయ్య కళ్ళల్లో కారం పొడి చల్లగా, మరో వ్యక్తి వెనుక నుంచి పట్టుకున్నారు. అనంతరం అతని మెడలోని సుమారు 10 గ్రాముల బంగారు గొలుసు, జేబులో ఉన్న 1000రూపాయల నగదు లాక్కున్నారు. దాడిలో కొమురయ్య తలకు గాయాలయ్యాయి. ఘటన అనంతరం దుండగులు సమీపంలోని రవీందర్ రెడ్డి మామిడి తోట వైపు పారిపోయినట్లు బాధితుడు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని బాధితులు కోరారు.పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.నేరస్తులను పట్టుకునే పనిలో పోలీస్ నిమగ్నమయ్యారు.

## పారిశుద్ధం మెరుగుదలకు ప్రత్యేక దృష్టి

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల కేంద్రంలో గురువారం 7వ వార్డులో ప్రజా పాలన లో భాగంగా ఎస్సీ కాలనీ లోని మంచినీటి బావి దగ్గర ఉన్న పిచ్చి మొక్కలను జూలపల్లి గ్రామ సర్పంచ్ పాతకుల అనూష, గ్రామ పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య సహకారంతో 7వ వార్డు సభ్యులు మానుమండ్ల రామమ్మ ఆధ్వర్యంలో తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరోబార్ పురుషోత్తం, మానుమండ్ల శ్రీనివాస్,ఎలుక పెల్లి శ్రీనివాస్, ఎలుక పెల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.






## అంతర్ జిల్లా కరెంట్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

### -71 కరెంట్ మోటార్లు, రెండు వాహనాలు స్వాధీనం

కమలాపూర్: ప్రభాత వార్త:




వ్యవసాయ బావులు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ పోలీసులు కమలాపూర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. ఈ కేసులో 7 మంది నిందితులను పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఆటో ట్రాలీ, ఒక కారు, 3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టైన నిందితులు సిరిగిరి ప్రసాద్ (26), మోతే రాజు (25), టేకు నవీన్, మోటం తిరుపతి, వరణాసి లక్ష్మణ్ (26), మోటం నరేష్ (25), వస్తం భీమేష్ (28) దొంగతనాలకు పాల్పడిన విధానం పోలీసుల విచారణలో నిందితులు మద్యం సేవనానికి అలవాటు పడి తమ జల్సాల కోసం సులభంగా డబ్బు సంపాదించేందుకు వ్యవసాయ బావులు మరియు కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి అమ్ముకుంటూ వచ్చినట్లు వెల్లడైంది.గత నేర చరిత్ర నిందితులు గతంలో కూడా కరీంనగర్, రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు.మొత్తం 71 మోటార్ల దొంగతనం దర్యాప్తులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కమలాపూర్, దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటార్లు, కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం, సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు, భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించినట్లు తేలింది.ప్రత్యేక బృందాల దర్యాప్తు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, ఏసీపిలు పీ. సదయ్య, ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు ఆటో ట్రాలీ మరియు కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు. నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.పోలీసులకు అభినందనలు ఈ కేసును ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు ఎ. రాఘవేందర్, కె. రామకృష్ణ, కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్, ఐటి కోర్ టీమ్ ఏఏఓ, మొహమ్మద్ సల్మాన్ పాషా, ఎస్సై శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ హమ్మెద్, కె. మహేశ్వర్, వి. జంపయ్య, కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ, వినోద్, కమలాపూర్ ఎస్. ఐ లు దిలీప్, మధు కానిస్టేబుల్ కృష్ణ మోహన్, ప్రమోద్, భాస్కర్ మరియు సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు.

## మాంసం విక్రయదారులకు దుకాణదారులకు అవగాహన సదస్సు

**జూలపల్లి,ప్రభాతవార్త:**జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరన ప్రణాళికలో భాగంగా గురువారం రోజున దుకాణదారులు మాంసం చేపల మాంసం విక్రయ దారులకు దుకాణం దారులకు,కోళ్ల వ్యర్థాలను గోతి తీసి వ్యర్థాలను పాతిపెట్టాలని,రోడ్లపై గాని ఎక్కడపడితే అక్కడ వృధాగా పడవ వేయకుండా,వారికి అవగాహన కల్పించారు.అలాగే ప్లాస్టిక్ వాడకం నిషేధం పై అవగాహన కల్పించారు.గ్రామ సర్పంచి దండ వెంకటేశ్వర్లు,ఉపసర్పంచ్ అమరాజి మమత,వార్డు సభ్యులు నిట్టు అంజయ్య,పబ్బాల శంకరయ్య,బొడిగె లక్ష్మణ్,శేరి నరసింగం,గాండ్ల స్వప్న ,టెక్కం అరుణ,ఎంపీ ఓ శేషయ్య సూరి,పంచాయతీ కార్యదర్శి సయ్యద్ మొహిమిన్,గ్రామ ప్రజలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్, హెచ్పివి టీకాలు ప్రారంభం



**కోరుట్ల, ప్రభాతవార్త :**

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల కోసం స్కానింగ్ సెంటర్ తో పాటు హెచ్పివి టీకాలను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్ లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మహిళల ఆరోగ్య రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన హెచ్ పి వి వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన స్కానింగ్ సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలు, మహిళలు, ఇతర రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా స్థానికంగానే పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ మహిళల ఆరోగ్య రక్షణలో ఎంతో కీలకమని వివరించారు. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖ కేన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందు గానే నివారించవచ్చని చెప్పారు. ముఖ్యంగా యువతులు, మహిళలు ఈ వ్యాక్సిన్ గురించి అవగాహన పెంచుకుని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు.. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ సునీత, పలు వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు ఆసుపత్రి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.




## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణం, మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్షి ్మ - షాది ముబారక్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం డెబ్బై ఐదు లక్షల ఎనిమిది వేల ఏడు వందల విలువగల 75 కళ్యాణ లక్షి ్మ - షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు కళ్యాణ లక్షి ్మ - షాది ముబారక్ పథకాలు ఎంతో సహాయపడుతున్నాయని అన్నారు. గర్భిణీ స్త్రీలు, పసిబిడ్డల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, పలు వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భీమారం మండలంలో ఎస్సెస్సీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో మార్చి 14, 2026 నుండి ప్రారంభమయ్యే ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల విద్యాశాఖ అధికారి యల్లా మధుసూదన్ రెడ్డి తెలిపారు. పరీక్షలు సజావుగా మరియు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మండలంలోని ప్రతి పరీక్షా కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్, సీసీ కెమెరాలు, సీటింగ్ ప్లాన్ ప్రదర్శన, సరిపడ లైటింగ్, ఫ్యాన్లు మరియు తాగునీటి సదుపాయాలు కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాథమిక సౌకర్యాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అలాగే పరీక్షల నిర్వహణలో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్లు (దిళీ), డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు (దీవీ) మరియు ఇన్విజిలేటర్లు తమ విధులను కచ్చితంగా పాటిస్తూ సమయానికి హాజరై పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రశ్నాపత్రాల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పరీక్షా నియమాలను కఠినంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులను పూర్తిగా నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకుని హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకువచ్చి పరీక్షా నియమాలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మండల విద్యాశాఖ అధికారి సూచించారు.

## జోగన్‌పల్లిలో డీసిల్టింగ్ కెనాల్ పనుల పరిశీలన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

కోరుట్ల మండలంలోని జోగన్‌పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం కింద డీసిల్టింగ్ కెనాల్ పనులను ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. పనిస్థలాన్ని సందర్శించిన ఆయన కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పనిస్థలంలో కూలీలకు తాగునీరు, సరిపడిన నీడ, ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కూలీల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులు నిర్దేశించిన కొలతల ప్రకారం నాణ్యతగా నిర్వహించాలని, కూలీలు చేసిన పనిని సరైన విధంగా నమోదు చేసి సమయానికి వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి గీత, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.



## వివాహ వేడుకలకు హాజరైన చల్మెడ

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలానికి చెందిన రెండు కుటుంబాల వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు ఇడుగునూరి హరీష్ వివాహం రిత్వికతో జగిత్యాల జిల్లా పొన్నాల గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చల్మెడ లక్ష్మీ ్మనరసింహారావు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.. భీమారం మండలంలోని గోవిందారం గ్రామానికి చెందిన గంగాధర్ - అంజమ్మ దంపతుల కుమార్తె సౌమ్య వివాహ వేడుకకు కూడా ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు క్యాతం సత్తి రెడ్డి, సర్పంచులు మకిలి దాసు, అజిత్ రావు, ఉప సర్పంచ్ అర్జున్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, సీనియర్ నాయకులు ఆదిరెడ్డి, దేశవేని కృష్ణ, దిలీప్ రావు, సురేందర్ రావు, వెంకటేష్, రాకేష్, నాగరాజు, మహేష్, శేఖర్, లక్ష ్మణ్, సాయికృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులు,దాడి కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష

**కథలాపూర్, ప్రభాతవార్త :**

కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామానికి చెందిన రోజాకు అదే గ్రామానికి చెందిన గంగాధర్‌తో 2001 సంవత్సరంలో వివాహం జరిగింది. వివాహానంతరం గంగాధర్ మద్యం కి బానిసై, రోజాను తరచూ వేధిస్తూ కొట్టడం, తిట్టడం ప్రారంభించాడు. అదనంగా కట్నం తీసుకురావాలని ఒత్తిడి చేస్తూ ఆమెను వేధించేవాడు. ఈ వేధింపులను తట్టుకోలేక రోజా తన ఇద్దరు పిల్లలను తీసుకుని రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలో తన అమ్మమ్మ వద్ద నివసిస్తూ బీడీలు తయారు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేది. ఈ క్రమంలో 2013 నవంబర్ 20న రోజా తన ఇంటి వద్ద ఉండడం గమనించిన గంగాధర్ అక్కడికి వెళ్లి ఆమెపై దాడి చేసి చంపేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనను అడ్డుకునేందుకు వచ్చిన రోజా అక్క, అమ్మమ్మను కూడా బెదిరించాడు. ఈ వరకట్న వేధింపులు, తన భర్త వల్ల తనకు ప్రాణ హాని ఉందని బాధితురాలి ఫిర్యాదు మేరకు రాయికల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితుడు గంగాధర్ (35)ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం కేసును విచారించిన జగిత్యాల । అదనపు జూనియర్ సివిల్ జడ్జి !! జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శ్రీనిజ కోహిర్కర్ సాక్ష్యాలను పరిశీలించి నిందితుడిపై ఆరోపణలు రుజువు కావడంతో అతనికి 6 నెలల శిక్ష విధిస్తూ ఈ రోజు తీర్పు వెలువరించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా పోస్ట్ కార్డుల ఉద్యమం

**కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్**

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**

ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణమే లక్ష ్యంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టినట్లు కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణమే లక్ష ్యంగా గురువారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి సౌజన్యంతో"పోస్ట్ కార్డు ఉద్యమం" ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రారంభించిన ప్లాస్టిక్ రహిత సమాజం కోసం చేపట్టిన ఉద్యమం హర్షణీయమని, ఇది సమాజానికి ఎంతో దోహదపడుతుందన్నారు. భావి తరాలకు ఆరోగ్యకరమైన, శుభ్రమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యవసరమని వెల్లడించారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియ్యోగ తగ్గించి, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ చిలివేరి రాజశేఖర్, లేడీ రిప్రెసెంటేటివ్ అంబల్ల నాగ నిర్మల, బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలి

**-జిల్లా కలెక్టర్ కె.హరిత**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, ప్రభాతవార్త:





ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ రాజస్థాన్ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ సహిన్ సుల్తానా, మెంగ్రే ఆకాష్ లతో కలిసి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లకు 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు భాగస్వామ్యులు కావాలని తెలిపారు. సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లు తమ పరిధిలోని ప్రతి శాఖకు అధిపతులని, తాము పొందిన పదవులు బాధ్యతాయు తమైనవని తెలిపారు. తమ పరిధిలోని ప్రతి సమస్యను గుర్తించి అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే విధులతో తమ పరిధిలోని పారిశుద్ధం, వీధిదీపాలు, త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. 99 రోజులపాటు జరిగే కార్యక్రమాలలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రణాళికలు రూపొందించాలని, భూగర్భ నీటిమట్టాన్ని పెంచే విధంగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని, నీటి పొదుపు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీన ప్రతి గ్రామపంచాయతీ, వార్డులలో గ్రామసభలు నిర్వహించాలని, జూన్ 12వ తేదీ వరకు జరగనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, మహిళల ఆరోగ్యం, సురక్షి త ప్రయాణం, సంక్షేమ పథకాల అమలు, చిన్నపిల్లల భద్రత, మాటకద్రవ్యాల కట్టడి, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, పాఠశాలలలో మౌలిక వసతుల కల్పన, యువజన క్రీడలు సేవలు, మహిళల సంక్షేమం, పర్యావరణ రక్షణ వంటి పది అంశాలపై ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలని, రాజకీయాలకు అతీతంగా అధికారుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతనికి కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విద్యాలయాలను ఏకీకృతం చేసి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాలలను సకల సౌకర్యాలతో నిర్మాణాలు చేపడుతుందని తెలిపారు. వైద్యరంగంలో ఎన్నో మార్పులు తీసుకు వస్తుందని, మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులను సమగ్రంగా వినియోగిస్తూ మున్సిపాలిటీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. శాసనసభ్యులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలకు మంజూరు చేస్తున్న నిధులతో ప్రాధాన్యత గల పనులు చేపట్టాలని తెలిపారు. మధ్యాహ్న సమయంలో సర్పంచ్ లు, కౌన్సిలర్లకు ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రజా ప్రతినిధులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మహిళల సంక్షేమం, బాల్యవివాహాల నిషేధం, మహిళల ఆరోగ్యం, మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, అందరికీ విద్య, ఇతర శాఖల సంబంధిత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం నిర్వహించిన చర్చ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై నివృత్తి చేశారు. ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కౌన్సిలర్లతోపాటు ఆయా మండలాల సర్పంచ్ లతో గ్రూప్ ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి లక్షీ మ్నారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ లు ఎండీ. అహ్మద్, కొత్తపల్లి అనిత, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థినిని అభినందించిన జిల్లా విద్యాధికారి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



హైదరాబాదులో మనం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాగన్స్ కుంగ్ ఫు సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో నైపుణ్యాన్ని ప్రదర్శించి, రేసింగ్ స్టార్ గర్ల్స్ అవార్డు అవార్డు గ్రహీత ఓజ్జా నిత్య న జిల్లా విద్యాధికారి శారద, గురువారం ట్రోఫీ సర్టిఫికేట్ అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.. ఈ సందర్భంగా విద్యాధికారిని శారద మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డును తీసుకోవాలని ప్రోత్సహించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నజీర్ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలని కోరారుజాతీయ కరాటే పోటీలలో విజేతాలుగా నిలబడిన విద్యార్థులని అభినందించారు. సన్ షైన్ లర్నింగ్ స్కూల్ పెగడపల్లి విద్యార్థుల ఉన్నత స్థాయికి చేర్పించడమే వారి లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీధర్ ,డి సీ ఈ ఓ కవిత,డి వై ఎస్ ఓ సురేష్ , సురేందర్ , సీనియర్ అసిస్టెంట్ చంద్ర కిరణ్ ఫైసల్ రాజ్ కుమార్ మరియు ఓజ్జా శ్రీనివాస్ పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# కాచాపూర్‌లో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో గురువారం యాదవ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దాడి మనోహర్ ప్రత్యేక ఆహ్వానం మేరకు పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ పాల్గొని పోచమ్మ తల్లి బోనం ఎత్తుకొని కాచాపూర్ గ్రామ సోదర, సోదరీమణులతో కలిసి డప్పు చప్పులతో, ఒగ్గు కళాకారుల నృత్యాలతో, వైభవంగా ఒక పండుగ వాతావరణంలో పోచమ్మ తల్లి ఆలయం వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లడం జరిగింది. రఘువీర్ సింగ్ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, కాచాపూర్ గ్రామ ప్రజలతో పాటు, మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగింది. అనంతరం ప్రత్యేక అవును మేరకు విచ్చేసిన రఘువీర్ సింగ్ ని యాదవ సంఘం సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలాంటి భయలు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీదే.

ఒత్తిడిని అధిగామించి పరీక్షలకు సిద్ధం కావాలి: డీసీపీ బి.రామ్ రెడి





**ఓదెల, ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పిల్లల భద్రత డ్రగ్స్ అలాగే సైబర్ నేరాలపై అవగాహన తోపాటు ఓదెల మండలంలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఓదెల మోడల్ స్కూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి పాల్గొన్నారు విద్యార్థులకు పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను డిసిపి వి బి రామ్ రెడ్డి, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ చేతుల మీదుగా అందజేశారుఈ సందర్బంగా డీసీపీ మాట్లాడుతూ పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని డిసిపి విద్యార్థులకు అవగాహన కల్పించారు అలాగే విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు రాయాలని సూచించారు ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారువారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం డిసిపి, ఏసిపి, ఇతర పోలీసు అధికారులు అందరూ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, ఎంఈఓ.వై రమేష్, మోటివేషన్ స్పీకర్ నరసింహా రెడ్డి , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లా ప్రధానోపాధ్యాయులు పద్మ, బి సాంబయ్య,,ఎన్ ఏసుదాసు, వై రమేష్, కేజీబీవీ ఎస్ఓ. కే జ్యోతి, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు

పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు అని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని అంతర్గాం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎసఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస అయితే ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం దెబ్బతింటాయని వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఓటీపీలు ఎవరితో పంచుకోవద్దని సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వాహన వేగాన్ని నియంత్రించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి. నాయక్ బంజారా, ఎంపీఐ రామగుండం సంతోష్ రెడ్డి, సర్పంచులు, 300 మంది ప్రజలు పాల్గొన్నారు.




# పశువులకు గాలికుంటు వ్యాక్సిన్

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామ పరిధి ఉషన్న పల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ రైతుల జ్యోతి ఆధ్వర్యంలో గాలి కుంట వ్యాధి నివారణ కొరకు వ్యాక్సిన్ ఇంజక్షన్లు మండల పశువైద్యాధికారి సురేష్ పశువులకు వేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందించే పశువుల వ్యాక్సిన్ రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆవుల సునీత మాజీ ఎంపిటిసి కదురు మానస వెటర్నరీ డాక్టర్లు బి సురేష్, రమేష్ లో పాల్గొన్నారు

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘన సహించేది లేదు

**-సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ**

మెట్‌పల్లి టౌన్ , ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగితే సహించబోమని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి బాపూజీ హెచ్చరించారు.బుధవారం రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల కోసం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ రెడ్డి ఫోటో లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో ఇలాంటి లోపాలు జరగడం అధికారుల నిర్లక్ష్యమా లేక ప్రజా ప్రతినిధుల ఆదేశాల ఫలితమా అన్నది స్పష్టత ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా చిన్నచూపు చూస్తే సహించబోమని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు.ఈ విషయంపై జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ప్రభుత్వ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో స్టేట్ ఫిషర్మెన్ జనరల్ సెక్రెటరి రుత్త నారాయణ, కల్లెడ గంగాధర్, చిట్టాపూర్ మాజీ ఎంపీటీసీ సింగరపు అశోక్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త:



మెట్ పల్లి పట్టణంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించే కార్యక్రమం నిర్వహించారు. త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని 15వ వార్డులో గల చావిడి వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూష-రాకేష్, సైనిక్ ఫౌండేషన్ సహకారంతో పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సైనిక్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు అరిగెల రాకేష్ మాట్లాడుతూ విద్య నేటి సమాజంలో అత్యంత ముఖ్యమైనదని అన్నారు. విద్య వల్ల వ్యక్తికి సమాజంలో గౌరవం లభిస్తుందని తెలిపారు . పరీక్షలు అనేవి కేవలం మార్కులను కొలిచే సాధనాలు మాత్రమే కాకుండా, విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదలను పరీక్షించే సమయమని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. అలాగే పరీక్షలు జీవితంలో ఒక భాగం మాత్రమే గానీ, జీవితమే పరీక్ష కాదని చెప్పారు. ఫలితాల గురించి ఆందోళన చెందకుండా శ్రమపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అరిగెల రాకేష్ తో పాటు పాఠశాల యాజమాన్యం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పశువైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మండల పశువైద్యాధికారిణి మనీషా

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ పశువైద్య సేవలు పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ అన్నారు.మండలంలోని వెల్లుల గ్రామంలో పశువైద్య, సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈసందర్భంగా మండల పశువైద్యాధికారిణి మనీషా మాట్లాడుతూ..టీకాల కార్యక్రమం ఏప్రిల్ 9 వరకు కొనసాగు తుందని,ప్రభుత్వం ఉచితంగా అందజేసే ఈ టీకాలను పశుపోషకులు తప్పనిసరిగా పశువులకు వేయించాలని తెలిపారు.గాలికుంటూ వ్యాధి అంటువ్యాధి,ఇది సోకిన పశువులకు తీవ్ర జ్వరం వచ్చి నీరసించిపోతాయని,నోరు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి పశువులు మేత, నీరు సరిగ్గా తీసుకోవని,తద్వారా పాల దిగుబడి తగ్గి పాడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు.ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి,పశువైద్య సహాయక సిబ్బంది బి.రమణయ్య, ఆఫీస్ సబార్డినేట్ చిరంజన్, దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

న్యాయవాది నాగిరెడ్డి

మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణమే లక్ష్యంగా పోరాడుతానని గురువారం జగిత్యాల న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ లు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ నిషేధం పై మన ఉద్యమం సిఎం రేవంత్ రెడ్డి వద్దకి చేరేలా"పోస్ట్ కార్డు ఉద్యమం" ప్రారంభించానని అన్నారు. అనంతరం ప్రతి న్యాయవాది పోస్ట్ కార్డు రాసి సిఎం పంపాలని సూచించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, న్యాయవాది నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రారంభించిన ప్లాస్టిక్ రహిత సమాజం కోసం చేపట్టిన ఉద్యమం హర్షణీయమని, ఇది సమాజానికి ఎంతో దోహదపడుతుందన్నారు. భావి తరాలకు ఆరోగ్యకరమైన, శుభ్రమైన వాతావర ణాన్ని అందించాలనే సంకల్పంతో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం అత్యవసరమని వెల్లడించారు. బార్ అసోసియేషన్ సభ్యులు మగ్గిడి వెంకట నర్సయ్య, కోటగిరి వెంకటస్వామి, దయాకర్ వర్మ, ఒగులపు శేఖర్, అలాల సత్యనారాయణ, వంగరి గంగ రాజం, పులి నర్సయ్య, బక్కూరి రమేష్, మ్యాన నరహరి, హరిభూషన్, చింతకుంట శంకర్, అందె సంజయ్, తరి పురుషోత్తం ఉన్నారు .

# హోంగార్డుల కుటుంబాలకు సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

హోంగార్డుల కుటుంబాలకు సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ కార్యాలయంలో నిర్వహించారు. విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డులు డి.తిరుపతి, ఎం.రాములు కుటుంబ సభ్యులకు రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ నిధి నుంచి మంజూరైన 15000 రూపాయల విలువైన చెక్కులను అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్ అందజేశారు. బాధిత కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా సహకారం అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు నాగేంద్ర గౌడ్, ప్రతాప్ మరియు ఆరఐ పెద్దన్న తో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.




# మెట్‌పల్లి వార్త



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో స్వచ్ఛంద సంస్థలు పాల్గొనాలి

**-మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి**

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో స్వచ్ఛంద సంస్థలు ప్రజలు పాల్గొనాలని మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి పిలుపునిచ్చారు. పట్టణ ప్రణాళికలో భాగంగా గురువారం 11వ వార్డులో కౌన్సిలర్ రెబ్బాస్ మహేష్ తో కలిసి వార్డులో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. 11వ వార్డులో పారిశుద్ధ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఒకటో వార్డులోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పారిశుద్ధ పనులు పరిశీలించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్, పందిరి రమేష్, కాజా అజీమ్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజకుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, మూజీబ్, నరేష్, నిజాం తదితరులు పాల్గొన్నారు.

## నటరాజ్ కిరాణా, సాధారణ సరుకుల దుకాణం ప్రారంభం



**మెట్‌పల్లి కల్చరల్ , ప్రభాత వార్త:** పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన నటరాజ్ కిరాణా, సాధారణ సరుకుల దుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మెట్‌పల్లి పట్టణ పురపాలక సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు పాల్గొని దుకాణ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపార రంగంలో ముందుకు రావాలనే ఉత్సాహం యువతలో పెరుగుతుండడం ఆనందదాయకమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షుడు మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు ప్రారంభం కావడం స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ప్రజలకు నాణ్యమైన సరుకులు అందిస్తూ వ్యాపారాన్ని అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వ్యాపారవేత్తలు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దుకాణ యజమానులను అందరూ అభినందించారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్‌నేరెళ్ల పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

**తంగళ్లపల్లి , ప్రభాతవార్త**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి ప్రభుత్వ వైద్య సేవలపై వివరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్ సీని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రక్త పరీక్షలు చేసే ల్యాబ్, మందుల గది, ఇతర గదులు, ఆవరణ పరిశీలించారు. వ్యాక్సిన్లు, మందుల నిలువపై ఆరా తీశారు. రోజు ఆసుపత్రికి ఎందరు రోగులు వస్తున్నారని, ఎందరు గర్భిణులు వైద్య సేవలు పొందుతున్నారని ఆరా తీశారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలపై అందరికీ అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీజనల్



వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని తెలిపారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలుపాలని సూచించారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగస్వాములు కావాలి



**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, వార్డు సభ్యులు భాగస్వాములు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక..లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గురువారం తంగళ్ళపల్లి మండలం జిల్లెలలోని బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఐదు దశలో కార్యక్రమాలు ఉన్నాయని వెల్లడించారు .ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 3వ తేదీన ప్రకటించారని, 6వ తేదీన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, విప్, ఎమ్మెల్యేల సమక్షంలో 99 రోజుల కార్యాచరణ పై సమీక్ష సమావేశం నిర్వహించారని తెలిపారు. జిల్లాలో ఇప్పటిదాకా ఇందిరమ్మ ఇళ్లు 573 పూర్తి అయ్యాయని, మిగితా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. 3 లక్షల 91 వేల సిలిండర్లు 500 కే సరఫరా చేసామని, 46,492 మంది రైతులకు రూ.370 కోట్ల 75 లక్షల రుణ మాఫీ ప్రభుత్వం చేసిందని, లక్ష 26వేల మంది రైతులకు రైతు భరోసా అందించిందని, 22వేల 554 నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, వివిధ గృహ జ్యోతి, ఉచిత బస్సు ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాలతో లబ్ది పొందుతున్నారని తెలిపారు. ప్రజా పాలనలో రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలు కీలకమని వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. 99 రోజుల ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీలో నిత్యం పారిశుద్య పనులు, రోడ్లు, మురుగు కాలువలు శుభ్రం చేయించాలని సూచించారు. ఇంటి పన్ను, ఇతర పన్నులు వసూలు చేయించాలని తెలిపారు. చెత్తను సేకరించి, తడి, పొడి చెత్తగా వేరు చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలపై తమ గ్రామం, మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో సమాచారం చేరవేయాలని, ఆయా కార్యక్రమాల్లో భాగస్వాములు అయి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. జూన్ 2వ తేదీలోగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామ సభల సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ గత ఏడాది కాలంలో వివిధ నేరాల్లో 700 మంది మరణించారని, రోడ్డు ప్రమాదాల్లో 7వేల మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ద్విచక్ర వాహనదారులు ప్రధానంగా హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించాలని తెలిపారు. వివిధ శాఖల షెడ్యూల్, కార్యక్రమాల వివరాలను ఆయా శాఖల అధికారులు వివరించారు. పురపాలక, పట్టణాభివృద్ధి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మార్చి 6 వ తేదీ నుండి మార్చి 15 వ తేదీ వరకు పారిశుధ్య పనులు, పెండింగ్ ఫైళ్ల పరిష్కార కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, జిల్లా వైద్య అధికారి రజిత, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ కళ, వేములవాడ మున్సిపల్ చైర్మన్ రాజు సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, పంచాయతీ అధికారి షరీఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ మ్రాజం, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, గ్రామ సర్పంచ్ దుబ్బాక రజిత తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలను సందర్శించిన కలెక్టర్

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త :**



తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులోని డా.బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలను కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని పలు విభాగాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ముందుగా కళాశాలలోని సాయిల్ సైన్స్, ఎంటమాలజీ, జెనెటిక్స్, ప్లాంట్ బ్రీడింగ్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ నిర్వహిస్తున్న మట్టి, నీటి నమూనాల విశ్లేషణ విధానాలు, హాని కలిగించే కీటకాలు, వాటి నివారణ పద్ధతులపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. పంటల మెరుగైన రకాలను అభివృద్ధి చేయడానికి చేపడుతున్న పరిశోధన కార్యక్రమాలపై అధ్యాపకులు, విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి కళాశాలలో అందుతున్న వసతులు, మౌలిక సదుపాయాల కల్పన గురించి ఆరా తీశారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కళాశాల అసోసియేట్ డీన్ సునీత దేవి, తదితరులు ఉన్నారు.

## 100 డయల్ దుర్వినియోగ వ్యక్తిపై కేసు నమోదు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

100 డయల్ దుర్వినియోగం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి గురువారము రిమాండ్ కు తరలించినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. గంభీరావుపేట మండల పరిధిలోని నర్మాల గ్రామానికి చెందిన రాజబోయిన కృష్ణకాంత్ వ్యక్తి బుధవారం అర్ధరాత్రి అనవసరంగా 100 డయల్ కి పలుమార్లు ఫోన్ చేసి గొడవ జరగపోయినా జరిగినట్లు ఫోన్ చేస్తూ, 100 డయల్ సమయాన్ని దుర్వినియోగం చేసినట్లు తెలిపారు. ఇదేమిటని ప్రశ్నించడానికి వెళ్లిన బ్లూకోట్ సిబ్బందితో కృష్ణ కాంత్ దురుసుగా మాట్లాడి విధులకు ఆటంకం పరిచినట్లు వివరించారు. దీంతో ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు

## ఘనంగా పదవ తరగతి వీడ్కోలు వేడుకలు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**




: పట్టణంలోని అంబేద్కర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థినీ,విద్యార్థుల వీడుకోలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 15వ వార్డు కౌన్సిలర్ కూర భాగ్యలక్ష్మి మ్ర హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పదవ తరగతి ఫైనల్ ఎగ్జామ్స్ రాయబోతున్న ప్రతి ఒక్క విద్యార్థినీ,విద్యార్థులకు ఎగ్జామ్స్,ప్యాడ్స్,పెన్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూర శ్రీధర్,వార్డు అధ్యక్షులు గొట్టె అంజయ్య, దేవేంద్ర,మెట్ట రాజ్,సిరిగిరి పద్మారాణి మురళీమోహన్, అజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు




## వాట్సప్ గ్రూప్ లో ఏదైనాసంఘటన జరిగితే గ్రూప్ అడ్మిన్ దే బాధ్యత

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**



గ్రామాలలో వాట్సాప్ గ్రూప్ లో జరుగుతున్న సంఘటనల ఆధారంగా, సమస్యలుపగలు, ప్రతీకారాలు ఆరోపణ లు, రాజకీయ, మత పరమైన చర్చలు ఇలాంటి సందేశాలను వాట్సప్ గ్రూప్ లో పంపితే వెంటనే అడ్మిన్ దానిని పరిశీలించాలి. లేదా దానిని తొలగించాలి. లేని యెడల గొడవ జరిగి సమస్యగా మారిన శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన గ్రూప్ అడ్మిన్ దే బాధ్యత అనంతరం గ్రూప్ అడ్మిన్ పైకేసు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ముస్తాబాద్ మండల ఎస్సై గణేష్ తెలిపారు.

## పేదింటి ఆడబిడ్డ పెండ్లికి టేకు మంచాల వితరణ



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని అనంతారం గ్రామంలో పెండ్యాల రాజయ్య రాజవ్వల కుమార్తె పావని భాస్కర్ ల వివాహానికి బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి గురువారం 10 వేల రూపాయల విలువ గల టేకు మంచాలను అందించారు. ఈ కార్యక్రమంలోనాయకులు బొల్లారం ప్రసన్న కుమార్, సితారాంరెడ్డి, అక్కెం నాగరాజ్, చొప్పరి తిరుపతి, చొప్పరి అశోక్, నవీన్, విజయ్, శ్రీనివాసు తదితరులు నూతన వధువును ఆశీర్వదించినారు

## నాగంపేట లో కూరగాయల మార్కెట్ ప్రారంభం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో గురువారం కూరగాయల మార్కెట్ ను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం, గ్రామానికి చెందిన నాయకులు ప్రజలు కలిసి నూతనంగా కూరగాయల మార్కెట్ ను ఏర్పాటు చేశారు. ప్రతి గురువారము గ్రామంలో కూరగాయల విక్రయాలు జరగనున్నట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు మార్కెట్ ను సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

## -తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

రిటైర్ అయిన ఉద్యోగుల పెన్షన్ ప్రయోజనాలు, దాచుకున్న సొమ్ము వంటి బెనిఫిట్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలోముఖ్య అతిథి గా పాల్గొన్నారు. సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఉద్యోగ విరమణ పొందిన 26 మంది ఉద్యోగులకు సభ్యత్వం అందజేసి2026 డైరీలను, మెమోంటోలు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన రెండేళ్లుగా రాష్ట్రములో 14,వేల మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చెందినా వాళ్లకు రావాల్సిన గ్రాట్యూటీ, కమ్యూటెడ్ పెన్షన్, జి. పి. ఎఫ్, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ అన్నీ కలిసి ఒక్కొక్కరికి సరాసరి రూ. 50 లక్షల వరకు ఉంటుందని, ప్రస్తుతం వీరందరికీ నెల వారీ పెన్షన్ మాత్రమే



వస్తున్నదని, ప్రభుత్వం స్పందించి ప్రతి నెలా ఉద్యోగ విరమణ చేస్తున్న వారికి ఎప్పటికప్పుడు బెనిఫిట్స్ చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, కోశాధికారి గౌరి శెట్టి విశ్వనాతం, నాయకులు పూసాల అశోక్ రావ్, ఎం. డి. యాకూబ్ వెలముల ప్రకాష్ రావు, సంజీవ రావు, సత్యనారాయణ, కట్ట గంగాదర్, పబ్బా శివానందం, కుందేళ్ల మురళి, ఉప్పుగళ్ల మురళి, ఏనుగంటి రాములు, ప్రసాద్, రజాక్, సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఇక్బల్, కరుణ, విజయలక్ష్మి, వీరారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సులను విరమించుకోవాలి

## తపస్ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాదరావు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

తపస్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సులపై గీత గ్రంథాలయం కేంద్రంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో తెలంగాణ విద్యార్థి కమిషన్ ఇచ్చిన నివేదికపై ఉపాధ్యాయులతో చర్చించి అసంబద్ధమైన అశాస్త్రీయమైన నివేదికను తుంగలో తొక్కి ఉపాధ్యాయుల విద్యావంతుల సూచన మేరకు జాతీయ విద్యా విధానం అమలు చేస్తూ విద్యార్థుల్లో విద్యా తో పాటుగా మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఉండే జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని జిల్లా అధ్యక్షులు బోయిన్పల్లి ప్రసాద్ రావు గారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ నివేదిక పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా ఉందని తెలంగాణ సమాజానికి, తెలంగాణ విద్యా కమిషన్ నివేదికకు శాస్త్రీయమైన సంబంధం లేదని అన్నారు రాష్ట్ర కార్యదర్శి బోనగిరి దేవయ్య మాట్లాడుతూ ప్రాథమిక విద్య మాతృభాషలో జరిగే విధంగా ఉండాలని సూచించారు ఈ




కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు సందెల్లి మల్హాల్ రావ్ ఎలిగేటి రాజేంద్రప్రసాద్ గడ్డం మైపాల్ రెడ్డి జిల్లా ఆర్థిక కార్యదర్శి నాగమల్ల రమేష్ జయసింహారావు రాజేశ్వర్ రఘునందన్ శ్రీధర్ రజనీకాంత్ జొన్నల పూర్ణచందర్ మేడిశెట్టి రమేష్ తీగల శ్రీనివాస్ సిహెచ్ రమేష్ ప్రవీణ్ రావు తిరుమల్ రెడ్డి గంప శ్రీనివాస్ మూర్తి ఆర్ శ్రీనివాస్ బోయిన్ చంద్రశేఖర్ నర్సింగరావు కట్ట రామకృష్ణ బట్టు కిరణ్ భోగ మల్లేశం రఘుపతి రెడ్డి తిరుమల్ రెడ్డి జీవన్ రెడ్డి జె శ్రీనివాస్ భరత్ రావు కొలుమ శ్రీనివాస్ దేవరకొండ శ్రీనివాస్ చుక్క మల్లికార్జున్ దువ్వ రవీందర్ అశోక్ సింగం మహేష్ ప్రకాష్ నందు నాయక్ సభ్యులు పాల్గొన్నారు

# శ్రీ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో పది విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



పట్టణం లో శ్రీ సత్యసాయి సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యంలోస్థానిక జెడ్ పి ఏచ్ ఎస్ ఓల్డ్ హైస్కూల్, పాత బస్టాండ్ యందు 10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ తరగతులను నిర్వహించడం జరిగింది. తదితర అంశాలను చక్కని ఉదాహారణలతో సత్యసాయి సంస్థ కన్వీనర్ శ్రీ బట్టు



రాజేందర్ మరియు ఇంపాక్ట్ ట్రైనర్ శ్రీ శ్రీనివాస్ వివరించారు. తదనంతరం స్వామి వారి చిరు కానుక గా పిల్లలందరికీ ఎక్సామ్ పాడ్స్, పెన్స్ బిస్కట్ పాకెట్స్ అందచేసరు. ఇట్టి కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్ , చిటుమల్ల లక్ష్మీనారాయణ, వంగల లక్ష్మీనారాయణ , ట్రైనర్ శ్రీనివాస్, అలాగే పాఠశాల తరపున ఎచ్ ఎమ్ శ్రీమతి చంద్రకళ , ఉపాధ్యాయులు ఆనందరావు , సంజీవ్ , శ్రీనివాస్ , విద్య , అరుణ , సునీత పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలి

## -జిల్లా విద్యాధికారి రాము



**జగిత్యాలబ్యూరో ప్రభాత వార్త:**చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్ క్యాంపులో పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ఎలాంటి




ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా నిర్భయంగా రాయాలని అదేవిధంగా పరీక్షల తర్వాత మరుసటి రోజు పాఠశాలకు వచ్చి తదుపరి సబ్జెక్టు ప్రిపేర్ కావాలని దాని సందేహాలున్నచో ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జిల్లా విద్యాధికారి హాల్ టికెట్స్ పరీక్షా ప్యాడ్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనందరావు, ఉపాధ్యాయులు బాసిత్, శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, పవన్, ప్రభాకర్ , షెకీల్, అనుజ, ప్రవీణ్ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# జిల్లాస్థాయి అస్మిత కేలో ఇండియా క్రీడా పోటీల్లో సత్తా చాటిన రామాజీపేట్ విద్యార్థినీలు

**రాయికల్ ప్రభాతవార్త:**



కేంద్ర యువజన క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అస్మిత కేలో ఇండియా జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు అండర్ 17 కబడ్డీ పోటీల్లో మొదటి స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి తెలిపారు. అలాగే షాట్ పుట్ విభాగంలో రెండో స్థానం సాధించినట్లు తెలిపారు. ఇట్టి బహుమతులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, జిల్లా విద్యాధికారి రాము, జిల్లా క్రీడల అధికారి రవికుమార్ చేతుల మీదుగా అందుకున్నట్లు వారు తెలిపారు. కాగా జిల్లా స్థాయి లో రాణించి పాఠశాల, గ్రామ కీర్తిని చాటిన విద్యార్థినిలను ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామ ప్రజా ప్రతినిధులు, యువజన క్రీడాకారులు అభినందించారు.

# వేం నరేందర్ రెడ్డిని అభినందించిన కాంగ్రెస్ నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు అయినా వేం నరేందర్ రెడ్డి ని రాజ్యసభ సభ్యునిగా నామినేట్ చేసిన సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బి సీ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఏఐసీసీర్వ్కింగ్ కమిటీ మెంబెర్ రుద్ర రాజులతో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటి జగదీశ్వర్ వేం నరేందర్ రెడ్డి ని కలిసి అభినందించారు. రాజ్యసభకు నామినేట్ చేసినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.

# సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని దర్శించిన విద్యార్థులు




**బీర్‌పూర్ ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని తుంగూరు గ్రామంలో సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే మహిళ కళాశాల విద్యార్థులు సందర్శించారు. తుంగూరు గ్రామానికి చెందిన మిట్టపల్లి రాములు గత 14 సంవత్సరాలుగా సేంద్రియ వ్యవసాయం చేస్తున్నారని విషయం తెలుసుకొని కరీంనగర్ లోని ఎం. జి. జె. పి మహిళా కళాశాలకు చెందిన విద్యార్థులు వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి రాములుతో సంభాషించి సేంద్రియ వ్యవసాయం ప్రయోజనాలు వాటి విధివిధానాల గురించి అవగాహన పొందారు. ఉత్తమ రైతు రాములు ఏ రకమైన రసాయనాలు లేకుండా జీవమృతం, వేర్మీ కంపోస్ట్, నీమస్త్రం, దశపర్ని, కషాయం వంటివి వాడి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ రాష్ట్రంలో జిల్లాలో ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని తెలిపారు. సేంద్రియ వ్యవసాయం ద్వారారాములు పండిస్తున్న మామిడి రకాలు బంగినపల్లి, దశేరి, ఇంకా ఆయిల్ ఫామ్ తోటను కూడా సందర్శించినట్టు రాములు ద్వారా సేంద్రియ వ్యవసాయం సంబంధించిన విషయాలు తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు తెలిపారు.

# అభివృద్ధిలో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పాత్ర కీలకం

### జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుదాం

### పరిపాలన విధానంపై అవగాహన పెంచుకోవాలికలెక్టర్ చిత్రా మిశ్రా

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

నగరం,పట్టణాల అభివృద్ధిలో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పాత్ర కీలకమని, అందరం కలిసికట్టుగా జిల్లాను అభివృద్ధిలో ముందు వరుసలో నిలుపుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99రోజుల కార్యాచరణలో భాగంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పలు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ శాఖలు ప్రజల కోసం అందించే సేవా కార్యక్రమాలు, పథకాల గురించి పి.పి.టి ద్వారా వివరించారు. మున్సిపల్ చట్టాలు, మున్సిపాలిటీలోని వివిధ విభాగాలు నిర్వహించే కార్యక్రమాలు, అధికారులు, సిబ్బంది విధులు, బాధ్యతల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ కార్పొరేటర్లు, వార్డు సభ్యులు ఎంత బాధ్యతగా ఉంటే ఆ పట్టణాలు అంతలా అభివృద్ధి చెందుతాయన్నారు. వివిధ విభాగాల ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ వార్డు స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు, సమస్యల పరిష్కారానికి ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. నిత్యం శానిటేషన్ విధానం పర్యవేక్షి ంచాలని, మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వార్డులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ఎదురుగానే పరిష్కారం కావాలని ఉద్దేశంతో మున్సిపాలిటీల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, దరఖాస్తుల పరిష్కారం చురుగ్గా సాగుతోందని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పాలుపంచుకుంటూ అంతిమంగా ప్రజా సేవే లక్ష ్యంగా పనిచేయాలని అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పౌరుల సేవలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవినీతి రహిత పాలనతో ఆదర్శంగా నిలవాలని సూచించారు. మున్సిపల్ చట్టాలపై అవగాహన పెంచుకొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ప్రతి కార్పొరేటర్ డివిజన్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ మున్సిపల్ చేపట్టే పనులను పర్యవేక్షి ంచాలని కోరారు. వేసవి దృష్ట్యా తాగునీరు వృధా చేయకుండా అవగాహన కల్పించాలని, ఎక్కడైనా పైపు లైన్ మరమ్మతులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రజా పాలన ప్రగతి ప్రాణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతి కార్పొరేటర్ డివిజన్లో పర్యటించి సమస్యలను గుర్తించాలని తెలిపారు. ప్రజల నుండి సమస్యలు తెలుసుకుని అధికారులతో చర్చించి పరిష్కారం అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ప్రజాపాలనలో మున్సిపాలిటీలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు పరిష్కారం పరిష్కరించడం మంచి విషయమని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రజలకు మరింత సేవ అందించాలని తెలిపారు. కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లకు మున్సిపల్ చట్టాలు, వ్యవస్థ, విభాగాలు వాటి పనితీరుపై అవగాహన చాలా ముఖ్యమన్నారు. ప్రజలకు మరింత చేరువై సేవ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన శిక్షణలో ప్రభుత్వ సేవలు, మున్సిపల్ చట్టాలు, కార్పొరేటర్ల విధులు, బాధ్యతలు గురించి స్పష్టంగా శిక్షణ ఇస్తున్నామని, నూతన కార్పొరేటర్లు కౌన్సిలర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్, హుజురాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ రొంటాల సుహాసిని, వైస్ చైర్పర్సన్ గూడూరి అంజలి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ మహమ్మద్, చొప్పదండి మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస,మున్సిపల్ కమిషనర్లు సయ్యద్ ముసాబ్ అహ్మద్, మనోహర్,మహమ్మద్ ఆయాజ్ పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

### అందించిన సర్పంచ్ ఎలుక అంజనేయులు....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

రేణికుంట గ్రామానికి చెందిన తాళ్లపల్లి మహేష్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా మృతుని యొక్క కుటుంబ పరిస్థితిని ఆలోచించి సహృదయంతో సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో మాజీ వైస్ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉప సర్పంచ్, గౌరవ వార్డు సభ్యులు గ్రామదాతల సహాయంతో అందరూ కలిసి 45 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది..మృతుడి కుటుంబానికి భార్యా ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు కలరుకార్యమంలో సర్పంచ్ ఎలుక అంజనే యులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్, మాజీ కోఆప్షన్ సభ్యులు భీరం మహేశ్వరీ,కనపర్తి చంద్రశేఖర్,వార్డుసభ్యులు గోనెల స్వప్న సది,కుంభం లక్ష్మి ్మఅశోక్, బోయిని సంగీతసతీష్, పోతుగంటి అనిల్,కొర్రి వంశీ, బావండ్ల ప్రవీణ్, బోయిని శంకరయ్య, పాల్గొన్నారు



## 8 ఏళ్ల బాలుడికి అరుదైన క్యాన్సర్‌యశోద హాస్పిటల్స్ లో విజయవంతంగా చికిత్స

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్ వైద్యులు ఎనిమిదేళ్ల బాలుడికి ఎదురైన అత్యంత అరుదైన,ప్రాణాంతకమైన దవడ క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స అందించినట్లు సీనియర్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె. శ్రీకాంత్ తెలిపారు.గురువారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన వివరాలు వెల్లడించారు.గత రెండు నెలలుగా కుడి దవడ వాపు,స్వల్ప నొప్పితో బాధపడుతున్న బాలుడిని వైద్యులు పరీక్షి ంచగా దవడపై గట్టి వాపు ఉన్నట్లు తెలిపారు. వేరే ఆసుపత్రుల్లో ప్రాథమిక పరీక్షల్లో అది ఖిఒడోంటోజెనిక్ ఫైబ్రోమాఖి అనే సాధారణ కణితిగా తేలినప్పటికీ, యశోద వైద్యులు లోతైన విశ్లేషణ చేసిక్లిష్టమైన శస్త్రచికిత్స ,మల్టీడిసిప్లినరీ ఆంకాలజీ బృందం ఎంఆర్ ఐ ఇమేజింగ్ ద్వారా పరిశీలించగా, ఆ కణితి దవడ ఎముకతో పాటు పక్కనే ఉన్న కండరాలకు కూడా వ్యాపించినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.రైట్ హమీమ్యాండిబ్యు లెక్టమీ శస్త్రచికిత్స ద్వారా కణితిని పూర్తిగా తొలగించినట్లు తెలిపారు.ముఖ ఆకృతి దెబ్బతినకుండా ఖిఫిబులార్ గ్రాఫ్ట్ఖి, ప్లేట్ సహాయంతో దవడను తిరిగి నిర్మించమన్నారు.అరుదైన క్యాన్సర్‌తొలగించిన కణితిని హిస్టోపాథాలజీ పరీక్షకు పంపగా, అది ఖిఇంట్రాఓసియస్ స్పిండిల్ సెల్ రాబ్డోమయోసార్కోమాఖి అని నిర్ధారణ అయిందన్నారు.ఇది దవడ ఎముక లోపల వచ్చే అత్యంత అరుదైన క్యాన్సర్ అని తెలిపారు."పిల్లల్లో దవడ వాపులు సాధారణంగా కనిపించినప్పటికీ, కొన్నిసార్లు అవి ప్రాణాంతక క్యాన్సర్లు కావొచ్చన్నారు.వాపు వేగంగా పెరుగుతున్నా లేదా నొప్పితో కూడి ఉన్నా వెంటనే నిపుణులను సంప్రదించాలనీ తెలిపారు. సరైన సమయంలో రోగ నిర్ధారణ జరగడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు..ప్రెస్ మీట్ లో యశోద హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది, పాల్గొన్నారు...




# కరీంనగర్ వార్త

## ఏషియన్ పెయింట్స్ యజమాన్యంపై కేసు నమోదు చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

ఏషియన్ పెయింట్స్ యజమాన్యంపై ప్రభుత్వం తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలనీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సదాశివపల్లిలో ఏషియన్ పెయింట్స్ డ్రైవర్ల,ఓనర్స్ చేపడుతున్న సమ్మె గురువారం 24వ రోజుకు చేరింది. సమ్మె చేపడుతున్న కార్మికులకు రాయికంటి శ్రీనివాస్ మద్దతు



తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా రాజ్యా ంగబద్ధంగా సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసుల జులుంప్రదర్శిస్తున్నారని ఆరోపించారు.సమ్మె చేస్తున్న కార్మికులపై ఏషియన్ పెయింట్స్ యాజమాన్యం నోటీసులు పంపిస్తూ బెదిరింపులకు గురి చేయడం సరైనది కాదన్నారు. కార్మికులను వేధిస్తున్న ట్రాన్స్పోర్ట్ యజమానులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఏషియన్ పెయింట్స్ లో పనిచేస్తున్న కూలీలకు డబ్బులు ఇవ్వకుండా మోసం చేయడం సిగ్గుచే టన్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమ్మె చేపడుతున్న కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోతే వ్యవసాయ కార్మిక సంఘం నేతలు అండగా నిలిచి, పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, ఓనర్స్ పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### పచ్చునూర్ సర్పంచ్ పార్నంది కిషన్

*మానకొండూర్, ప్రభాతవార్త :*

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పచ్చునూర్ గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్ అన్నారు. గురువారం మండలంలోని పచ్చునూర్ లో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో 421 పశువులకు టీకాలను వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు డాక్టర్. అరవింద్ రెడ్డి. డాక్టర్ సుస్మిత, సిబ్బంది రఫుల్ల,విజయలక్ష్మి ్మ,మమత, సంధ్య రాణి, పోచయ్య, కనకయ్య,కిరణ్,అనిత వెంకటయ్య,మల్లయ్య, కొమురమ్మ, మరియ, కుమార్, అరున్ సాగర్, రైతులు పాల్గొన్నారు.



## పిలవని పేరంటానికి వెళితే.. జైలు శిక్షతో పాటు.. ఐదువేల రూపాయల జరిమానా..

### ఫంక్షన్‌హాల్స్ ముందు బోర్డుల ఏర్పాటు..

### ఆవేదన వ్యక్తం చేస్తున్న యజమాన్యాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఒకరింటికి వెళ్లిన.. ఒక ప్రభుత్వ కార్యాలయంలోని ఉన్నతాధికారి చాంబర్‌కు వెళ్లాలన్న.. పోలీస్ స్టేషన్‌లో అధికారి గదిలోకి వెళ్లాలన్న.. చివరికి విందులు, వినోదాలు, వివాహాలు, ఫంక్షన్‌హాల్‌లోకి ప్రవేశించాలన్న అనుమతి.. ఆహ్వాన పత్రం ఉంటేనే అది చట్టపరం.. లేనిపక్షంలో అక్రమ ప్రవేశం కింద 441సెక్షన్ కింద చట్టరిత్యా చర్యలు తీసుకోనే అవకాశాలు ఉంటాయన్న సంగతి మనందరికి చాలా వరకు తెలియదు. చాలా కాలంగా.. ఇటీవల పట్టణాల మధ్యన, పెద్ద పెద్ద గ్రామాల మధ్యన ఉన్న ఫంక్షన్ హాల్‌లలో జరుగుతున్న వివాహా.. బర్త్‌డే, సారిఫంక్షన్‌లకు ఆహ్వానించినటువంటి బంధుమిత్రలే కాకుండా పెద్ద సంఖ్యలో ఆహ్వానించనటువంటి ఆపరచితులు ముందుగానే వచ్చి భోజనాలు చేసి వెళ్తుండడంతో ఫంక్షన్ హాల్ యజమానులతో ఆరోజుకు రెంట్ చెల్లించుకున్న వారితో చాలా గొడవలు జరిగిన సంఘటనలు మన రాష్ట్రంలో, మన ప్రాంతంలో కొకొల్లలు... ఇలాంటి సంఘటనలు జరగడం వల్ల కరీంనగర్ జిల్లాలోని పట్టణాలను ఆనుకుని ఉన్న అనేక ఫంక్షన్ హాల్స్‌తో పాటు హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతంలో జనవాసాల మధ్యన ఉన్న ఫంక్షన్‌హాల్‌లకు వివాహా కార్యక్రమాలు జరుపుకోవడానికి ప్రజలు విముకత వ్యక్తం చేస్తున్నారు. దీనితో ఫంక్షన్‌హాల్ యజమానులు మంచి ముహుర్తాలు ఉన్న సమయంలో జరుపించుకునేవారు తమ ఫంక్షన్‌హాల్స్‌ను బుకింగ్‌కు రాకపోవడంతో తీవ్రం ఆందోళన చెందుతున్నారు. అసలు వివరాల్లోకి వెళితే.. శుభాకార్యాక్రమాలు జరుపుకునే వారు 500,1000,1500,2000 శుభపత్రికలు పంచుకోగా, వారి వారిస్థాయిని బట్టి భోజనాలు వెజిటేబుల్, పలురకాల నాన్ వెజిటేబుల్ వంటకాలు చేసి వచ్చిన బంధువులకు భోజనాలు పెడుదామంటే తీర సమయానికి పెళ్లి కూతురు, పెళ్లి కుమారుని తరుపున వచ్చిన బంధువులకు, స్నేహితులకు వండిన వంటలు సరిపడక అందుబాటులో భోజనాలు లేక నిరాశతో వెళ్లిపోయిన సంఘటనలు కొకొల్లలుగా చోటు చేసుకుంటుండడంతో అలాంటి ఫంక్షన్‌హాల్‌ల వైపు వెళ్లడానికి ప్రజలు వెనుకడుగు వేస్తున్నారు. ఈ సంఘటనలు దృష్టిలో పెట్టుకున్న ఫంక్షన్‌హాల్‌ల యజమానులు చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సెక్షన్ 441ప్రకారంగా ఆహ్వానం ఉన్నావాళ్లే.. ఫంక్షన్ హాల్‌లోకి అడుగుపెట్టాలని, ఆహ్వానపత్రాలు లేనివారు అక్రమంగా ఫంక్షన్‌హాల్‌లోకి ప్రవేశిస్తే.. చట్ట ప్రకారంగా మూడు నెలల జైలుశిక్ష, 5000 వేల రూపాయల జరిమానా విధించే అవకాశం చట్టాల్లో ఉన్న విషయం ఎక్కువ మందికి తెలియదు. ఈ లీగల్ ప్రొసిజర్ తెలుసుకున్న ఫంక్షన్‌హాల్ యజమానులు అనేక ప్రాంతాలలో ఫంక్షన్‌హాల్‌ల ముందు ఫంక్షన్‌కు సంబంధంలేని వ్యక్తులు ఆహ్వానాలు లేని వ్యక్తులు లోనికి ప్రవేశిస్తే.. వారిని గుర్తించిన అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందంటూ ఫంక్షన్‌హాల్‌ల ముందు బోర్డులు పెట్టిన వైనం సోషల్ మీడియాలో గత రెండు రోజులుగా చక్కర్లు కొడుతున్నాయి.




## ఈ నెల 15నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఒంటిపూట బడులు..

### విద్యాశాఖ ఉత్తర్వులు జారీ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ క్యాలెండర్‌కు అనుగుణంగానే ఈ నెల మార్చి 15వ తేది నుండి ఏప్రిల్ 23వ తేది వరకు ప్రభుత్వ, ప్రైవేట్, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటిపూల బడులు సోమవారం 15వ తేది నుండి ప్రారంభించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి గురువారం అన్ని జిల్లాల విద్యాధికారులకు మండల విద్యాధికారులకు జీవో జారీ చేసారు. పైన పేర్కొన్న పాఠశాలలు అన్ని 15నుండి ఏప్రిల్ 23వరకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12.30నిమిషాల వరకు తరగతులు యధావిదిగా నిర్వహించాలని ఉత్తర్వుల్లో ఆధేశించింది. బోర్డ్ పరీక్షలు ఉన్న దృష్ట్యా పదోవ తరగతి విద్యార్థులకు ఆయా పాఠశాలలో స్పెషల్ క్లాసులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో యధావిధిగా మధ్యాహ్న భోజన కార్యక్రమం యధావిధిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో అధేశించారు. ఏప్రిల్ 24వ తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించనున్నారు.

## ఊపందుకున్న ఉపాధి హామీ పనులు..

వీణ వంక, ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంతాల్లో నీ కూలీల వలసలను నిరోధించడాని కేంద్ర



ప్రభుత్వం వారి వారిఅల్పించిన ఉపాధి పొందడానికి గ్రామాల్లోని పనులను కల్పించింది. అందులో భాగంగానే వీణ వంక మండలం లోని సుమారు 25 గ్రామాల్లో కూలీలు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ఉపాధి పనులు జోరుగా ఊపందుకున్నాయి.

## కవ్వంపెళ్లి ని సన్మానించిన ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

హైదరాబాద్ గాంధీభవన్ లో మానకొండూరు శాసనసభ్యులు కవ్వం



పెల్లి సత్యనారాయణ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలె రామారావు కవ్వంపల్లి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పదవులు అనేకం అధిరోహించాలని ప్రజా జీవితంలో ప్రజలకు ఇంకా మంచి సేవ చేయాలని కోరారు.

## కోతుల బెడద నివారించిన నేరెళ్ల గ్రామ సర్పంచ్..

కమలాపూర్: ప్రభాత వార్త.

హనుమకి జిల్లా కమలాపుర్ మండలంలోని నేరెళ్ల గ్రామంలో కోతుల బెడదను నివారించేందుకు నూతన సర్పంచ్ జట్టి నాగలక్ష్మి ్మ సురేష్ పాలకవర్గం చొరవ తీసి కోతులను పట్టించి అడవిలో వదిలారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలుపుకునేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో కోతులు అనేక ఇబ్బందులు పెడుతున్నాయని, ముఖ్యంగా వృద్ధులను, మహిళలను, పిల్లలని గాయపరుస్తున్నాయని, ఇండ్లలో చొరబడి నానా ఇబ్బందులకు గురిచేసున్నాయని, పంటలను నాశనం చేస్తున్నాయని, ఒంటరిగా వెళ్లలేని పరిస్థితి నెలకొందని వన్య ప్రాణులను హింసించొద్దు అనే ఉద్దేశంతో కోతులను పట్టి అడవులలో వదిలామని చెప్పారు. గ్రామ ప్రజలు సర్పంచ్ చర్యను హర్షించారు. కోతుల బెడద నుండి విముక్తి కావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ జట్టి నాగలక్ష్మి ్మ సురేష్ పాలకవర్గానికి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



# హుజూరాబాద్ వార్త

## రైతులకు అందుబాటులో ఉంటాం.. మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మొదటి సారిగా జరిగే సాధారణ సమావేశంలో



పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పల్లూరి స్వప్న సదానందం, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు తెలంగాణ రాష్ట్రంలోనే ఎంతో మంచి పేరు ఉంది కాబట్టి మన కమిటీ కూడా అదేవిధంగా ఉండి రైతులకు అన్నివిధాలుగా అందుబాటులో ఉండి రైతులకు అండగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ డైరెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలో పారిశుధ్య పనులు, ఎప్పటికప్పుడు పూర్తి చేస్తాం... .

### .మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పారిశుధ్య పనులు పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రశాంత్ కుమార్, కమిషనర్ అయాజ్ లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 17వ,18వ వార్డులలో మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు పర్యటించి, వార్డులలో ఉన్న పారిశుధ్య పనులు, ఎలెక్ట్రిషన్ పనులను పరిశీలించి ప్రజలను వార్డులలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో నెలకొన్న శానిటేషన్, ఎలెక్టీషన్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని వారు అన్నారు. సీసీ రోడ్లు అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని వార్డు ప్రజలు మున్సిపల్ చైర్మన్ ను కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ పాఠశాలలోని డైనింగ్ హాల్లో ఫ్యాన్లు దొంగలు దొంగలించారని విద్యార్థులు చైర్మన్కు తెలుపగా ఆయన సానుకూలంగా స్పందించి కొత్త ఫ్యాన్లు ఏర్పాటు చేస్తామని పోలీస్ పర్యవేక్షణ ఉండేలా చూస్తామని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ ముంతాజ్ అలీ, కౌన్సిలర్లు బత్తుల లక్ష్మణ్, కుతాడి తిరుపతి, ఏఈ వికాస్, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, టిపిఎస్ దీపిక, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్ లతో పాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది

**మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ**

**2వ వార్డులో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్**



**సుల్తానాబాద్,ప్రభాతవార్త:**పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది అని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని 2వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై పారిశుధ్య పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేయవచ్చని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త బుట్టల్లో వేయాలని, పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని ప్రజలను కోరారు.పట్టణాన్ని పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులో చెత్తను తొలగించి, రహదారులను శుభ్రం చేసి ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, గరిగె శోభారాణి, బాకం సాయి కిరణ్, ఊట్ల వరప్రదీప్, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల,మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటకులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

**మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పర్యాటకులు ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ పై నిర్వహించిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి ట్యాంక్ బండ్ పై రోడ్లను ఊడ్చి శుభ్రం చేసిన అనంతరం, కౌన్సిలర్లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ సిబ్బంది ఏర్పాటు చేసిన డస్ట్ బిన్లలోనే వేయాలని సూచించారు. స్వచ్ఛ పెద్దపల్లికి ప్రజలందరూ సహకరించాలని కమిషనర్ ఆకుల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో



కౌన్సిలర్లు గుజ్జుల కుమార్, దొడ్డుపల్లి జగదీష్, మోలుగురి కమల్, పెంజర్ల రాకేష్, నాంసాని శ్రీనివాస్, నల్లాల పద్మ సురేష్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్, వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొంగడి ధర్నాను విజయవంతం చేయండి

**సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

జిల్లాలోని గొర్రెల కాపరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న వినూత్న నిరసన 'గొంగడి ధర్నా'ను విజయవంతం చేయాలని గొర్రెకాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ మండలాల నుండి గొర్రెల కాపరులు తమ సంప్రదాయ వస్త్రమైన గొంగడి ధరించి, ఈ నెల 23న కలెక్టరేట్ వద్దకు భారీగా తరలిరావాలని కోరారు. గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్, మండల అధ్యక్షులు చంద్రమోళి యాదవ్‌లతో కలిసి ఆయన మాట్లాడుతూ.. మార్కెట్ స్థలాల పరి రక్షణ, గొర్రెల పెంపకానికి సంబం ధించిన సబ్సిడీలు పెంచడం, పశువైద్య సేవలను గ్రామ స్థాయిలో విస్తరించడం వంటి తక్షణ డిమాండ్ల పరిష్కారం కోసమే ఈ నిరసన అని స్పష్టం చేశారు.ఈ ధర్నా పూర్తిగా శాంతి యుతంగా మరియు ప్రజా స్వామ్య పద్ధతిలో జరుగుతుందని, ఇందులో రైతులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రభుత్వం సమస్యలను పరిష్క రించని పక్షంలో భవిష్యత్తులో మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.



# లింగాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**103 మందికి పరీక్షలు, మందుల పంపిణీ**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



ప్రభావిత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ఆర్జీ–1 ఏరియా ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జీఎం డి.లలిత్ కుమార్ సూచనల మేరకు నిర్వహించిన ఈ శిబిరాన్ని ఎస్వో టు జీఎం కే.చంద్రశేఖర్ ప్రారంభించారు.గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సింగరేణి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఈ సందర్భంగా చంద్రశేఖర్ తెలిపారు. శిబిరంలో జ్వరం, జలుబు, బీపీ, షుగర్ వంటి సీజనల్ వ్యాధులకు సంబంధించి మొత్తం 103 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజని రవి, డాక్టర్లు కారం పద్మ, ఆదినారాయణ, మేడిపల్లి గ్రూప్ ఏజెంట్ ఎల్.రమేష్, డీజీఎం సివిల్ వరప్రసాద్, మేడిపల్లి ఓసీపీ మేనేజర్ మల్లిఖార్జున్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు

**పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తుకు ముప్పు అని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని అంతర్గాం మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గాం ఎసఐ వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిల్లల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస అయితే ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం దెబ్బతింటాయని వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఓటీపీలు ఎవరితో పంచుకోవద్దని సూచించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వాహన వేగాన్ని నియంత్రించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి. నాయక్ బంజారా, ఎంపీఐ రామగుండం సంతోష్ రెడ్డి, సర్పంచులు, 300 మంది ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

# పరీక్షలను ధైర్యంగా రాయాలి..

# విజయమే లక్ష్యం కావాలి

**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



**ఎన్టీపీసీ,ప్రభతవార్త:**గురువారం ఎన్టిపిసి టీఎస్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలు రాయబోతున్న సుమారు 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఎస్ఆర్ఎం కన్స్ట్రక్షన్స్ అధినేత మాచీడి మహేందర్ గౌడ్ ఎగ్జామ్ ప్యాడ్లు, అవసరమైన స్టేషనరీ సామగ్రిని పంపిణీ కార్యక్రమానికి రామగుండం మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఈ సామగ్రి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ కొలను కవిత వెంకట్ రెడ్డి, వెంగళ బాపు, దాసరి సాంబమూర్తి, మెరుగు భాగ్యలక్ష్మి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు, ఉపాధ్యాయులు రమేష్, అనురాధ, శ్రీధర్ రావు, అంజని కుమార్ తదితరులు హాజరయ్యారు.విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించినందుకు పాఠశాల యాజమాన్యం ఎస్ఆర్ఎం కన్స్ట్రక్షన్స్ అధినేత మాచీడి మహేందర్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# 41 ఏళ్ల సుదీర్ఘ సేవలకు గౌరవప్రదంగా ఆత్మీయ వీడ్కోలు



**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** 41 ఏళ్ల సుదీర్ఘ సేవలకు గౌరవప్రదంగా ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ హోంగార్డు వి.సత్యనారాయణను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఘనంగా సత్కరించారు. 60 సంవత్సరాల వయస్సులో ఉద్యోగ విరమణ పొందుతున్న సత్యనారాయణ పెద్దపల్లి సబ్ యూనిట్ లో పనిచేస్తూ పోలీస్ శాఖకు విశిష్ట సేవలు అందించారు. సీపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆరఐ పెద్దన్న హాజరై సత్యనారాయణ భవిష్యత్తు బాగుండాలని ఆకాంక్షించారు. రీజినల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.

# ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**సర్పంచ్ ఓదెల శ్రీనివాస్**

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చీకురాయి గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా ప్రతి ఇంటికి వెళ్లి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్లు, డ్రైనేజీల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లించి అపరిశుభ్రత లేకుండా చర్యలు చేపట్టారు. గ్రామంలో పారిశుధ్య లోపం లేకుండా చూడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలసాని ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి శంకరయ్య, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణం లోని ఇందిరా నగర్ కు చెందిన గుండెటి విజయ్ హైదరాబాదులో గత కొద్ది రోజుల కిందట జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆర్థిక చేయూతను అందించి ఆ కుటుంబానికి భరోసా కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు కుటుంబ సభ్యులను కలిసి 45,100రూపాయల నగదును చిన్ననాటి మిత్రులు, మిత్ర బృందం చేశారు. విజయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రడాగా సానుభూతి ఉంటారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు మూసుకు తిరుపతిరెడ్డి,సంబోజి సునీల్, బట్టు రాజు, తుమ్మ శీను, నల్లి శేఖర్, అనిల్,బత్తుల నర్సింగం, అంజి, శ్రావణ్, మధు, మహేష్, సతీష్, బాలి వేణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 13 న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 13 నుండి మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు ఉదయం 9:30 నుండి నిర్వహిస్తామని మండల విద్యాధికారి పి మోహన్ తెలిపారు. చొప్పదండి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో మూడో తరగతి చదువుతూ 1.9.2017 నుండి31.8.2018 మధ్యలో జన్మించి ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మాత్రమే మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలకు అర్హులు. తెలిపారు.మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9:30 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు చొప్పదండి మైదానంలో మండల ఎస్జిఎఫ్ సెక్రటరీ కే కృష్ణ వద్ద రిపోర్టు చేయాలని సూచించారు

## వివాహానికి ఇప్పశ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని కాట్నాపల్లి గ్రామంలోని ఒక నిరుపేద వివాహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండగట్టు ఉత్సా కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక చేయుటలు అందించారు ఈ మేరకు సందన వేణి లక్ష్మీ ్మ మల్లయ్య దంపతుల కూతురు రవళి వివాహ వేడుకలకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త :



మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త:



కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. విద్యార్థులు రాబోయే బోర్డు పరీక్షలను సౌకర్యవంతంగా రాయడానికి అవసరమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డి తన స్వంత ఖర్చుతో పరీక్ష ప్యాడ్లను కొనుగోలు చేసి గ్రామ సర్పంచ్ అంజయ్య చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డి విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకూ, గ్రామానికీ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. సర్పంచ్ అంజయ్య మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం వల్ల వారు మరింత ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయగలరని అన్నారు. పాఠశాల సిబ్బంది ఉపసర్పంచ్ ప్రశాంత్ రెడ్డి చేసిన సహాయాన్ని అభినందిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి స్థానిక నాయకులు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంచాయతీ కార్యదర్శి, నాయకులు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు కూడా పరీక్షలకు ముందు అవసరమైన పరీక్ష ప్యాడ్లు అందించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

### క్రీడలలో ఓటమి గెలుపులు సహజం

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

క్రీడలలో ఓటమి గెలుపు సహజమని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో తెలంగాణ యూత్ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆద్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అస్మిత ఖేలో ఇండియా కార్యక్రమం లో భాగంగా జిల్లా స్థాయి అస్మిత లీగ్ పోటీలను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,అదనపు కలెక్టర్ బి ఎస్ లత ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం క్రీడా స్పూర్తి పెంపొందిస్తాయి .జిల్లా కేంద్రంలో క్రీడల అభివృద్ధికి అనునిత్యం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. జగిత్యాల వివేకానంద ఇండోర్ స్టేడియంలో బాక్సింగ్ , షట్టిల్ తదితర క్రీడలకు క్రీడాకారుల కోసం అన్ని వసతులను కల్పించడం జరిగింది.క్రీడల అభివృద్ధికి గత ప్రభుత్వంలో చేపట్టిన పనులకు పాత బకాయిలు 30 లక్షల వరకు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం లో చెల్లించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల బాక్సింగ్ క్రీడలో ఉత్తమ పథకాలు సాధించిన విద్యార్థిని నీట్ పరీక్షలో సీటు సాధించడం ఆనందదాయకం. జగిత్యాల మున్సిపల్ లేదా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో క్రీడ మైదానాల మరింత అభివృద్ధికి కృషి చేస్తా. జగిత్యాల నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటా అన్నారు.నేటి సమాజం లో చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో డివై ఎస్ ఓ రవి కుమార్,కౌన్సిలర్ అరవ లక్ష్మీ ్మ,సిరిసిల్ల శ్రీనివాస్,విద్యార్థులు, పి ఈ టి లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ మేరకు కొత్తపల్లి మండల పరిధిలోని బహుపేట గ్రామంలోని సరస్వతి విద్యా విహార్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గాజుల తిరుపతి పుష్పలత లు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల హాల్ టికెట్లను అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలను ఆలయ ప్రధానార్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు నిర్వహించారు అభిషేకం పూజలను నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు

## గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త:




పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల మేలు విద్యార్థులకు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు మందులను అందజేశారు .డాక్టర్ నిస్చలా ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్లు జి శ్రీదేవి, ఏఎన్ఎంలు లక్ష్మి ్మ జ్యోతి స్టాఫ్ నర్స్ సుమలత ఆశ వర్కర్లు ఆర్బిఎస్కె బృందం పాల్గొన్నారు, . మెన్స్ట్రువల్ హైజీన్, హెచ్ పివి వ్యాక్సినేషన్, పోషకాహారం తీసుకోవడం, ఎనీమియాను ఎదుర్కొనే విధానాలు, పర్సనల్ హైజీన్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి పాల్గొన్నారు

## ఇంగ్లీష్ భాష కాదు... జీవనశైలి

రామడుగు ప్రభాతవార్త :

ఇంగ్లీష్ భాష మాత్రమే కాదు..అదొక జీవనశైలి అని ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ ధైవాల వేణుకుమార్ అన్నారు. రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ లో గురువారం నిర్వహించిన ఇంగ్లీష్ క్లబ్ క్లోజింగ్ సెరమనీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంగ్లీష్ భాష ఆధునిక కాలంలో మనుగడ సాగించడానికి అవసరమైన నైపుణ్యం అని, గ్లోబల్ కమ్యూనికేషన్, వ్యాపారం, సాంకేతికత, విద్యారంగాలలో ప్రపంచవ్యాప్తంగా కనెక్ట్ అవ్వడానికి ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. అనంతరం ఇంగ్లీష్ క్లబ్ విద్యార్థులు పరేడ్ నిర్వహించగా అతిథులు గౌరవవందనం స్వీకరించరు. ఆ తర్వాత ఇంగ్లీష్ క్లబ్ మ్యాగజైన్ను ఆవిష్కరించారు. ఇటీవల నిర్వహించిన ఇంగ్లీష్ గ్రామర్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, విశ్వమ్ ఎడ్యుటెక్ రీజినల్ హెడ్ బి.వినాయక్, టీచర్స్ పాల్గొన్నారు.



# రుద్రంగి చేరుకున్న గోదావరి జలాలు

## -హర్షం వ్యక్తం చేసిన రైతులు

రుద్రంగి ప్రభాత వార్త :

రుద్రంగి మండలానికి గోదావరి జిల్లాలు చేరుకోవడంతో రైతులు, కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించి పూలతో గోదావరి జలాలకు స్వాగతం పలికారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారాయణ గోదావరి జలాలకు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు తమను క్షమించాలని సాంకేతిక లోపం వల్ల నీరు కొంచెం ఆలస్యంగా రావడం జరిగిందని అన్నారు. ఫిబ్రవరి నెలలోనే రైతుల పంట పొలాలకు నీరు అందించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎంతగానో కృషి చేశారు. పంప్ హౌజ్ మరమ్మతులు సాంకేతిక లోపం వల్ల ఆలస్యం అయిందని గుర్తు చేశారు. ఇట్టి విషయం తెలియకుండా కొందరు ప్రతిపక్ష నాయకులు రైతులను రెచ్చగొడుతూ రాజకీయం చేయాలని చూశారని అన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్సార్ ముందుచూపుతో రుద్రంగి కి ఎల్లంపల్లి నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. వ్యవసాయ పొలాలకు ఎల్లంపల్లి నీరు విడుదల చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ఎల్లంపల్లి నీటిని విడుదల చెపిచ్చి పొలాలకు నిరందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కు రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, పొద్దుపొడుపు లింగారెడ్డి, నాయకులు బైరి గంగ మల్లయ్య, ఎర్రం గంగ నరసయ్య, కోమిరే శంకర్, కేశిరెడ్డి నరసారెడ్డి, తర్రే మనోహర్, తర్రె లింగం, అంబటి శ్రీనివాస్, ద్యావాల రవి, పున్నూరి శ్రీనివాస్, శీలం మీనయ్య, పల్లి గంగాధర్, కట్కూరి దాసు, అంబటి శ్రీధర్, గడ్డం స్వామి, రాజు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు హాల్ టికెట్ల పంపిణి

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి హాల్ టికెట్లను పంపిణీ చేశారు, అలాగే పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని గ్రామ, మండల, జిల్లా స్థాయి లలో గుర్తింపు తీసుకురావాలన్నారు, విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్య దిశలోనే క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు, ఉపాధ్యాయులు విద్యారులకు సబ్జెక్టుల వారిగా సలహాలు సూచనలు అందజేశారు, తదనంతరం విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా హాల్ టికెట్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగ తిరుపతి, పాఠశాల విద్యా సలహాదారు గడ్డం దేవయ్య, అసని పర్తి సుధాకర్ ఉపాధ్యాయులు శ్రీరాముల నరేందర్, పారం లక్ష్మీనారాయణ, కృష్ణ చైతన్య, సుస్మిత, వీరగోని చైతన్ గౌడ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమానికి తరలిన సర్పంచులు

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన



**చందుర్తి ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి మండలం జిల్లెల లో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం జరిగిన అవగాహన కార్యక్రమానికి చందుర్తి మండల సర్పంచులు తరలి వెళ్లారు, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో గ్రామంలో అన్ని అంశాలపై, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. సర్పంచుల అవగాహన కార్యక్రమానికి చందుర్తి ఎంపీడీవో రాధ, ఎంపీఓ ప్రదీప్ హాజరయ్యారు

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం మానాల గిరిజన బాలికలు గురుకుల పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు రుద్రంగి మండలం ఉమ్మడిమానాల సర్పంచ్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం పరీక్ష ప్యాడ్లు, పౌచ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులుబాగా చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు సమయం వృధా చేయకుండా బాగా చదవాలనికోరారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, సర్పంచ్లు బుశ్రంకర్ గౌడ్, మాలోత్ రాందాస్, మాలోత్ నరహరినాయక్, పాఠశాల పిన్సిపాల్ ప్రతిభ, వైస్ ప్రిన్సిసాల్ భారతిలతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

## అశీరెడ్డిపల్లి పాఠశాలలో కిడ్నీ డే కార్యక్రమం

చందుర్తి, ప్రభాతవార్త:



చందుర్తి మండలం అశిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రోల్ ప్లే చేయిస్తూ కిడ్నీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ మానవ శరీరంలో మూత్రపిండాలు అత్యంత ముఖ్యమైన అవయవాలన్నారు. మూత్రపిండాలు రక్తం నుండి వ్యర్థ పదార్థాలను బయటకు పంపిస్తాయని, మూత్రపిండాల్ని కాపాడుకోవాలంటే నిత్యం సరిపడినంత నీరు తాగాలన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లు కలిగి ఉండాలన్నారు. మంచి ఆహారం తీసుకొని క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపతి రమేష్, అర్చిత, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన వీర శైవ సమాజం నూతన కార్యవర్గ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల పట్టణ వీర శైవ సమాజం నూతన కార్యవర్గ సభ్యులు. జగిత్యాల పట్టణ వీరశైవసమాజం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ప్రమాణస్వీకారానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ని కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



# వేములవాడ వార్త

## ఉద్యోగులకు అసిస్టెంట్ కమిషనర్ టైం స్కేలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఉప ప్రధాన అర్చకులుగా పని చేస్తున్న ఐదుగురు ఉద్యోగులకు అసిస్టెంట్ కమిషనర్ టైం స్కేలు మంజూరు చేస్తూ ఈఓ రమాదేవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. స్కేలు పొందిన వారిలో ఉప ప్రధాన అర్చకులు పారుపల్లి భాను, కేశన్నగారి శ్రీకాంత్, చంద్రగిరి శరత్, నమిలికొండ రాజేశ్వర శర్మ, కటుకూరి వెంకటయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఈశ్వర్ గారి సురేష్, ఇతర ఆలయ అధికారులున్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థుల అవగాహన సదస్సు

ప్రభాతవార్త కోనరావుపేట:



డ్రగ్స్ పై దండయాత్ర కార్యక్రమం గురువారం కొనరావుపేట మండల కేంద్రంలో మార్గదర్శి స్కూల్ విద్యార్థులు డ్రగ్స్ నిర్మూలన లీడ్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించేందుకు ప్ల కార్డ్స్ , ర్యాలీ నాటకాలు, డాన్స్ ద్వారా విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. డ్రగ్స్ ఎవరైనా వాడిన లేదా అమ్మిన వారి పైన చట్టపరమైన కేసులు నమోదు అవుతాయని. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో( ఎన్ సి బి) ద్వారా నియంత్రణ కఠినమైన జైలు శిక్షలు ఉంటాయని. కాబట్టి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని . ఎవరైనా మత్తు పదార్థాలు వాడిన లేదా అమ్మిన పోలీసులకు తెలియచేయాలని. యువత డ్రక్స్ కు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి కరస్పాండెంట్ మండల చిరంజీవి పాఠశాల ప్రిన్సిపల్ మండల పూర్ణిమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## డాక్టర్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలిసిన యాదవ సంఘం సభ్యులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని క్యాంపు కార్యాలయంలో కలిసిన జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ యాదవ సంఘం సభ్యులు. ధరూర్ గ్రామంలోయాదవ సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగురి దామోదర్ రావు, యాదవ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

# కలుషిత నీటిని సరఫరా చేస్తూ కార్మిక కుటుంబాల ప్రాణాలతో చెలగాటం

### కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న సింగరేణి యాజమాన్యం

### టిబిజికెఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య

రామగిరి ప్రభాతవార్త:

కలుషితమైన నీటిని సరఫరా చేస్తూ కార్మిక కుటుంబాల ప్రాణాలతో చెలగాటమాడుతు సింగరేణి ఆర్ జి త్రీ యజమాన్యం నిరక్ష్య ధోరణితో కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తుందని టీబీజీకేఎస్ ఆర్ జి త్రీ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య అన్నారు. గురువారంసెంటినరీ కాలనీ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెంటినరీ కాలనీలో నివసించే సింగరేణి కార్మికులకు కనీస అవసరాలు అయినా వాటిలో ముఖ్యంగా మంచినీటి సరఫరా సౌకర్యాన్ని కల్పించలేకపోతున్నా అర్ జీ త్రీ యాజమాన్యం ఓసీపీలలో ఉన్నటువంటి కలుషిత నీటిని సరఫరా చేస్తుంది ఈ నీటి వలన కార్మిక కుటుంబాలు చాలాఇబ్బందులు,చర్మవ్యాధులతో పాటు మరియు అనారోగ్యాలకు గురి అవుతున్నారనీ సెంటినరీ కాలనీ నివసించే కార్మిక కుటుంబాల సంక్షేమాన్ని, కార్మికుల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం గోదావరి నీటిని సరఫరా చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేయడం జరిగింది.ఓసీపీలలో టన్నులకొద్దీ వాడే పేలుడు పదార్థాలు భారీ యంత్రాలలో వాడే ఆయిల్ గ్రీస్ మరియు కాలుతున్న బొగ్గు నుండి బూడిద గ్యాస్ వంటివి నీటిలో కలవడం వలన



ఈ నీరు ఎక్కువగా కలుషితమయి అదేవిధంగా చాలా రోజులు నిల్వ ఉన్న నీటిని కాలనీవాసులకు సరఫరా చేస్తున్న యాజమాన్యం కార్మికులు,కార్మిక కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురికావడానికి యాజమాన్యం కారణమవుతుంది ఇప్పటికైనా ఆర్ జి త్రీ యాజమాన్యం సెంటినరీ కాలనీ కార్మిక కుటుంబాల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తూ గోదావరి నీటిని సరాఫరా చేయాలని లేనిపక్షంలో కార్మిక కుటుంబ సభ్యులతో కలిసి అర్ జీ త్రీ జిఎం కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి,సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్,కేశవరావు,పాశం శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంతారావు,గట్టు శ్రీనివాస్,పిట్ సెక్రటరీలు గిటుకు శ్రీనివాస్,వేముల రవిశంకర్,వి వి గౌడ్,సైండ్ల సత్యనారాయణ డివిజన్ నాయకులుగా అల్లం తిరుపతి,దాసరి మల్లేష్,సుద్దాల తిరుపతి,సందీప్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

# పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఖర్చులు సమర్పించండి

### మున్సిపల్ కమిషనర్ మనోహర్



**మంథని ప్రభాతవార్త ;** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు మా ఎన్నికల ఖర్చులను సకాలంలో ఎన్నికల అధికారులకు అందించాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.మంథని పురపాలక సంఘం నందు నిర్వహించిన రెండవ సాధారణ ఎన్నికలు 2026 లో పోటీ చేసిన (48) అభ్యర్థులు ఎన్నికల ఫలితములు ప్రకటించిన తేది నుండి 45 రోజుల లోపు ఎన్నికల కొరకు ఖర్చు చేసిన పూర్తి వివరములు సమర్పించాలని ఆయన తెలిపారు. కావున పోటీ చేసిన అభ్యర్థులు మంథని మున్సిపాలిటీ కార్యాలయము లో ఈ నెల 17, 18 రెండు రోజులలో అబ్జర్వర్ కు ఎన్నికల ఖర్చుల వివరములు సమర్పించాలని ఆయన తెలిపారు.

# ఐఏఎస్‌కు ఎంపికైన సృజన తల్లిదండ్రులకు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త

భారత అత్యున్నత సివిల్ సర్వీసులో ఒకటైన దేశంలో 55 ర్యాంకు సాధించి ఐఏఎస్ ఎంపికైన రామగిరి మండలం, పన్నూరు గ్రామానికి చెందిన గూడెల్లి సృజన తల్లిదండ్రులు గూడెల్లి రాజేశం రాణి లను పన్నూరు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భూలక్ష్మి వద్ద రాజేశం రాణి దంపతులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలోనే ఐఏఎస్ 55 ర్యాంకు సాధించడం గర్వకారణం అని ముఖ్యంగా పన్నూరు గ్రామానికి చెందిన సృజన కావడం అదృష్టమని,ముఖ్యంగా మా గ్రామానికె కాకుండా జిల్లాకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చిందని ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలని సూచించారు. పట్టుదలతో సాధిస్తే కానిది ఏదీ లేదని ఒక మహిళ అని చూడకుండా కష్టపడి చదివి సివిల్స్ లో



మంచి ర్యాంకు తో ఐఏఎస్ సాధించినిరూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదరబోయిన కుమార్ యాదవ్, విజ్జగిరి భూమయ్య, సల్పల సదానందం, చేలకల జవహర్, చిందం సమ్మయ్య, అల్లం తిరుపతి,నాగుల శ్రీనివాస్,దామెర శ్రీనివాస్, తొట్ల శ్రీనివాస్,అమ్ముల కృష్ణకుమార్, పిట్టల రాజమోళి, కుంట సమ్మయ్య,విజ్జగిరి సారయ్య,చిందం సతీష్, దాసరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్రీమ్స్ స్టార్ట్ ఇన్నోవేషన్ సెంటర్‌ను సందర్శించిన జైకా భారత ప్రతినిధి

మంథని ప్రభాతవార్త;



జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ అయిన జైకా భారత ప్రతినిధి టకూరో టకైచు మంథని పట్టణంలోని డ్రీమ్ స్టార్ట్ రైజ్ ఇన్నోవేషన్ సెంటర్ ను గురువారం సందర్శించారు. అయిన విద్యార్థులతో ముచ్చటించారు. నూతన ఆవిష్కరణల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. కేంద్ర నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్శన సమయంలో విద్యార్థుల తమ ఆలోచనలతో రూపొందించినటువంటి ప్రోటో టైపులు, సమస్యల పరిష్కారానికి రూపొందించిన వినూత్న నమూనాలను సమగ్రంగా ఆయన పరిశీలించారు. విద్యార్థులు చేస్తున్న ప్రయత్నాలను చూసి ఆయన అబ్బురపడి ప్రశంసించారు. విద్యార్థులు తమ పరిసరాల్లోని ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాలు కనుగొనే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, పలు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటినుండి పదవ తరగతి పరీక్షలు

### పరీక్ష రాయనున్న **249** మంది విద్యార్థులు

### పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి ఎంఈఓ కొమురయ్య

రామగిరి ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షలు ఈనెల 14వ తేదీ నుండి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలు నిర్వహించ నున్నట్లురామగిరి మండలంలోనీ సెంటనరీకాలనీ వాణి స్కూల్ లో పదవ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సెంటర్ లో 249 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు మండల విద్యాధికారి కొమురయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాణి స్కూల్ సెంటర్ లో వివిధ పాఠశాల ల నుండి విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఇందులో కల్వచర్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల కు చెందిన 27 మంది విద్యార్థులు, నాగ పెల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాల చెందిన 34 మంది విద్యార్థులు, బేగంపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల కు చెందిన 19 మంది విద్యార్థులు, పన్నూరు గ్రామంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన 40 మంది విద్యార్థులు, కల్వచర్ల కృష్ణవేణి ప్రైవేట్ పాఠశాల చెందిన 46 మంది విద్యార్థులు, కల్వచర్ల ప్రగతి పాఠశాల చెందిన 18 మంది విద్యార్థులు, సెంటనరీ కాలనీ వాణి స్కూల్ కు చెందిన 54 మంది విద్యార్థులు, కాకతీయ పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు మొత్తం 249 మంది విద్యార్థులు వాణి స్కూల్ పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.ఈ పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరిడ్డెంట్ గా కమాన్పూర్ మండలం రొంపి కుంట హెడ్మాస్టర్ ఏం. నిర్మల జ్యోతి వ్యవహరించనున్నట్లు, డిపార్ట్మెంటల్ అధికారిగా మంథని గర్ల్స్ హైస్కూల్ భరత్ రెడ్డి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. అలాగే రామయ్య పల్లె జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ నలుగురు విద్యార్థులు మంథనిలో పరీక్ష రాయనున్నట్లు, సుందిళ్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులు 20 మంది గోదావరిఖనిలో పరీక్ష రాయనున్నట్లు, చందనాపూర్ పాఠశాల 17 మంది విద్యార్థులు ఎనిమిదవ కాలనీలోని సింగరేణి స్కూల్ లో పరీక్ష రాయనున్నట్లు, పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా త్రాగునీటితోపాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ఎంఈఓ కొమురయ్య తెలిపారు.

# పి.ఎం.శ్రీ బీర్ పూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యా శాఖ ప్యానల్ ఇన్ స్పెక్షన్ టీం

### కిచెన్ గార్డెన్ నుండి మధ్యాహ్న భోజనమునకు కూరగాయలు పంపిణీ

### సంతృప్తి వ్యక్తం చేసిన నోడల్ టీం అధికారులు

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ.ఎం.పీ.పీ.ఎస్ బీర్ పూర్ పాఠశాలకు జిల్లాస్థాయి ప్యానల్ ఇన్స్పెక్షన్ టీంసందర్శించినట్టు ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ తెలిపారు. నోడల్ ఆఫీసర్ గోవర్ధన ప్రసాద్ మరియు ప్యానెల్ ఇన్స్పెక్టింగ్ టీం గుర్రం సత్యనారాయణ పాఠశాల ఆవరణను పరిశీలించారని అనంతరం నోడల్ ఆఫీసర్ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో సేంద్రియ ఎరువులతో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను ప్రత్యక్షంగా పరిశీలించి ,కిచెన్ గార్డెన్ నుండి తాజా టమాటాలు, క్యాబేజీ ,ఆలుగడ్డ,లు,వంకాయలు,కొత్తిమీర , మెంతి,పాలకూర .. వంటివిపండించిన పంటలను మధ్యాహ్న భోజనంకు వంట సిబ్బందికి ఇవ్వడం జరిగింది అని తెలిపారు.పి.ఎం పోషన్ లో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనము పౌష్టికాహారం అందిస్తున్నారని అలాగే ఈ వీ.ఎస్ పాఠ్యాంశంలో పాఠాలు సులభంగా అర్థం కావడానికి విద్యార్థులకు ప్రత్యక్షంగా పరిశీలించి నేర్చుకుంటున్నారుని తెలిపారు.గణితంలో తరాజు ద్వారా కిలోలు, గ్రాములు గణిత సామర్థ్యాలు ఎన్ని కిలోలు? ఎన్ని రూపాయలు? నిత్య జీవితంలో చతుర్విధ ప్రక్రియలు ప్రత్యక్షంగా నేర్చుకుంటున్నారని, ఉపాధ్యాయులు విద్యార్థులకు టి.ఎల్.ఎమ్ ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల హాజరు, ఎఫ్ ఎల్ ఎస్, ఎఫ్ ఎల్ ఎన్ విద్యార్థుల పరీక్షల ప్రగతి రికార్డులను మరియు పాఠశాల క్లీన్ అండ్ గ్రీన్ ఇటీవల పాఠశాలకు రాష్ట్రస్థాయి ఉత్తమ పీఎం శ్రీ స్కూల్ అవార్డు మరియు జిల్లాస్థాయి స్వచ్ఛ విద్యాలయం పురస్కారం అవార్డు పొందిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ను మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా స్థాయి ప్యానెల్ నోడల్ ఆఫీసర్ గోవర్ధన్ ప్రసాద్ , ప్యానల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ గుర్రం సత్యనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి , భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, కే .లలిత, జి. మోనిక మరియు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## పదిలో విజయానికి పది సూత్రాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలంటే సరైన ప్రణాళిక, క్రమశిక్షణతో కూడిన చదువు వల్లనే సాధ్యమవుతుందని లీడ్ ఇండియా సమన్వయకర్త తాడూరి శ్రీనివాసచారి అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎం జె పి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలలో భయం లేకుండా పరీక్షలు రాయాలని మంచి మార్కుల సాధనకు 10 సూత్రాలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఆరోగ్యకరమైన అలవాట్లు చాలా అవసరం. ముఖ్యంగా సిలబస్‌పై అవగాహన, తరచూ రివిజన్ చేయడం, సమయాన్ని సక్రమంగా వినియోగించడం మరియు ఒత్తిడి లేకుండా చదవడం విజయానికి దోహదం చేస్తాయి. రోజుకు కనీసం 6-7 గంటల నిద్ర తీసుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధిస్తారన్నారువిద్యార్థుల ఆరోగ్యానికి 10 ముఖ్య సూత్రాలు

1. **నీరు:**నీరు శరీరానికి, మెదడుకు చురుకుదనాన్ని ఇస్తుంది. రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు తాగడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. జీర్ణక్రియ మెరుగవడంతో పాటు శక్తి కూడా పెరుగుతుంది.
2. **నిద్ర:** మంచి నిద్ర మెదడుకు బ్యాటరీలా పనిచేస్తుంది. రోజుకు 6-8 గంటల నిద్ర తీసుకుంటే చదివిన విషయాలు సులభంగా గుర్తుంటాయి. ఒత్తిడి తగ్గి మెదడు చురుకుగా పనిచేస్తుంది.
3. **సమతుల ఆహారం:** పౌష్టికాహారం శరీరానికి ఇంధనంలాంటిది. పండ్లు, కూరగాయలు, ప్రోటీన్లు, సంపూర్ణ ధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల శరీరం బలంగా ఉంటుంది. పరీక్షల సమయంలో జంక్ ఫుడ్, అధిక మిఠాయిలు తీసుకోవడం తగ్గించాలి.
4. **వ్యాయామం:** రోజుకు 20-30 నిమిషాలు నడక లేదా యోగా చేయడం వల్ల రక్తప్రసరణ మెరుగవుతుంది. వ్యాయామం వల్ల విడుదలయ్యే ఎండార్ఫిన్ హార్మోన్ మనసుకు ఆనందాన్ని ఇచ్చి చదువుపై దృష్టి పెంచుతుంది.
5. **శ్వాసపై ధ్యాస :** శ్వాసపై దృష్టి పెట్టడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. మెదడుకు ఆక్సిజన్ సరఫరా మెరుగవడంతో పరీక్షల పట్ల ఉన్న భయం తగ్గి ఏకాగ్రత పెరుగుతుంది.
6. **జీర్ణవ్యవస్థ:**ఆరోగ్యం శరీరంలోని వ్యర్థ పదార్థాలను సక్రమంగా బయటకు పంపడం ఆరోగ్యానికి అవసరం. పండ్లు, కూరగాయలు, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.
7. **ధ్యానం:** ధ్యానం చేయడం వల్ల మనసు క్రమబద్ధీకరణం చెంది మానసిక నిశ్చలత, ప్రశాంతత అనుభూతి చెందుతారు.
8. **మానసిక ఒత్తిడి నియంత్రణ:**ధ్యానం మరియు ప్రశాంత ఆలోచనల ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి మంచి ఆరోగ్యం పొందవచ్చు.
9. **భయం:** ఆందోళన నివారణ:ధ్యానం వల్ల అసంతృప్తి, ఆందోళన, భయం తగ్గి చదువుపై దృష్టి పెరుగుతుంది.
10. **ఆత్మవిశ్వాసం పెంపు:**మనసు ప్రశాంతంగా ఉంటే ఆత్మవిశ్వాసం పెరిగి వ్యక్తిగత ప్రతిభ, సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి.ధ్యానం వల్ల లాభాలుధ్యానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది.మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగవుతుంది.భయం, ఆందోళన తగ్గి ధైర్యం పెరుగుతుంది.ఆత్మవిశ్వాసం పెరిగి వ్యక్తిగత ప్రతిభ, సామర్థ్యాలు అభివృద్ధి చెందుతాయి.సరైన చదువు, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆత్మవిశ్వాసం ఉంటే ప్రతి విద్యార్థి పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించగలరు

# ధర్మపురి వార్త

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త:



ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ పక్షాన కృషి చేస్తామని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి మండలానికి చెందిన ఆశ వర్కర్లు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రివర్యో మాట్లాడుతూ ఆశ వర్కర్లు గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని వారి సేవలను కొనియాడారు.రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంకితభావంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఆశ వర్కర్ల సమస్యల్ని కూడా పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

మండల పశువైద్యాధికారి డాక్టర్ రఘుపతి రెడ్డి



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**పశుపోషకులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ రఘుపతి రెడ్డి సూచించారు. గురువారం సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక టీకాల కార్యక్రమంలో మొత్తం 342 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువులకు ప్రమాదకరమని, ఈ వ్యాధి నివారణకు ముందస్తు టీకాలు వేయించడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ భోగి నవీన్, వి ఎల్ వో దైవ వీణ, జే వి ఓ సాదిక్, గోపాలమిత్ర సూపర్వైజర్ సయ్యద్ జానీ, మండల పశువైద్య సిబ్బంది సత్యం, గోపాలమిత్రులు మల్లెత్తుల తిరుపతి యాదవ్, ఎండీ ఫక్రుద్దీన్, మీసాల తిరుపతి, నేరెళ్ల శ్రీకాంత్ ,రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

పెద్దపల్లి ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పెద్దపల్లి ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు అన్నారు. పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ నాగేశ్వరరావు, ఎసఐ జీవన్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరిస్తూ, తమ పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించాలని వారు కోరారు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాల నియంత్రణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు మోపడం ప్రజాస్వామ్య విరుద్ధం

సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** రాఘవాపూర్ గ్రామ సమస్యల పరిష్కారం



కోసం పోరాడుతున్న తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు మోపి జైలుకు పంపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాఘవాపూర్ గ్రామంలోని స్మశాన వాటిక స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాడి, బెయిల్ పై విడుదలైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్, నాయకులు కుమ్మరి నవీన్‌లకు గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం యాకయ్య మాట్లాడుతూ, స్మశాన వాటిక స్థలాన్ని కాపాడుకునేందుకు తాసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు విన్నవించినా ఫలితం లేదన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లే క్రమంలో శాంతియుతంగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అశోక్, నవీన్‌లను కుట్రపూరితంగా, ముందస్తు అరెస్టు పేరుతో 12 గంటల పాటు రహస్యంగా ఉంచి, ఆపై అక్రమ కేసులు బనాయించి వారం రోజులు జైలుకు పంపారని ఆరోపించారు. పార్టీ నాయకులపై దాడులు, అక్రమ అరెస్టులతో పోరాటాలను ఆపలేరని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. అశోక్, నవీన్‌ల పోరాటానికి పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని, భవిష్యత్ కార్యాచరణను త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రబెల్లి రావు, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి, ఎస్.రవీందర్, జి.జ్యోతి, లక్ష్మారెడ్డి, మొదంపల్లి శ్రవణ్, ఎ.రామలక్ష్మి కృ, శ్రీశైలం, ప్రకాష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాంసం వ్యర్థాలను ఊరికి దూరంగా తరలించాలి

చందుర్తి ప్రభాతవార్త:

చేపల, మాంసం వ్యర్థాలను ఊరికి దూరంగా తరలించాలని చందుర్తి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బల్క్ ఉత్పత్తి దారులు, మాంసం, చేపలు విక్రయదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసం, చేపల విక్రయ దారులు వ్యర్థ పదార్థాలను ఆవాస ప్రాంతాలకు దూరంగా తరలించాలన్నారు. హోటల్, ఫంక్షన్ హాల్ నిర్వాకులు మిగిలిన అన్నం, ఇతర వ్యర్థ పదార్థాలను గ్రామపంచాయతీ చెత్త తరలించే ట్రాక్టర్ కు అప్పగించాలన్నారు. నిర్వాకులు నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే మిగతా గ్రామాల్లో కూడా గ్రామపంచాయతీ కార్యాలయల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.

## నర్సింహునిపేటలో కేంద్ర బృందం పర్యటన

దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ

సతత్ వికాస్ అవార్డుకై గ్రామం పరిశీలన



**పెగడపల్లి, ప్రభాతవార్త:**మండలంలోని నర్సింహునిపేట గ్రామము దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ సతత్ వికాస్ పురస్కార్ ఎంపిక కై గురువారం కేంద్ర బృంద సభ్యులు పర్యటించారు. పేదరిక నిర్మూలన జీవనోపాధిపెంపు అనే అంశానికి జాతీయస్థాయిలో నరసింహుని పేట గ్రామం నామినేట్ చేయబడినందున కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి తారాచందర్ ఆధ్వర్యంలో కేంద్ర బృందం గ్రామాన్ని సందర్శించింది. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి గౌతమ్ రెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి శశి కుమార్ రెడ్డి ,గ్రామ సర్పంచ్ సంధిల్ల రాజమణి మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి.పద్మ , ఏపీఓ రవివర్మ, నాయకులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరుస నల్లాల దొంగతనాల గుట్టురట్టు

నిందితుడి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

ఐదు గ్రామాల్లో 50 వీధి నల్లాలు మాయం :ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి

**ప్రభాతవార్త కోనరావుపేట:** కోనరావుపేట మండల లోని పలు గ్రామాల్లో గత కొంతకాలంగా వరుసగా జరుగుతున్న వీధి నల్లాల దొంగతనాల కేసును పోలీసులు ఛేదించారు.మండలంలోని మర్తనపేట, ధర్మారం, కొలనూర్, సుద్దాల, నాగారం గ్రామాలలో సుమారు 50 వీధి నల్లాలను దొంగిలించిన నిందితుడు గుర్రం వినయ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. సిరిసిల్ల అంబికానగర్ నివాసి అయిన వినయ్‌ను కోనరావుపేట గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. నిందితుడి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన టీవీఎస్ ఎక్స్ఎల్ (గిలీ 23 బి 2066) వాహనాన్ని స్వాధీనం చేసుకుని, అతన్ని రిమాండ్‌కు తరలించారు. ఈ దొంగతనాల్లో ఇతనితో పాటు పాల్గొన్న మరో నిందితుడు గంట మల్లేశం ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలిస్తున్నామని ఎస్సై తెలిపారు నిందితున్ని రిమాండ్ తరలించినట్లు తెలిపారు

# నిరక్ష్యం పదిలం..వేదిక శిథిలం

▶ఆరకొర వసతులతో రైతుల అవస్థలు
▶మరమ్మతులక నోచుకోని సుద్దాల రైతు వేదిక
▶రైతుకు ఇక్కట్లు ... పట్టించుకోని అధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





పాలకుల నిరక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపంతో రైతు వేదిక శిథిలమైంది. నిత్యం రైతులకు సేవలందిచాల్సిన వేదికలో సౌకర్యాలు లేకపోవడంతో రైతులకు శాపంగా మారింది. బీఆరెస్ ప్రభుత్వ హయంలో రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామాలను క్లస్టర్ వారిగా రైతు వేదికలను ఏర్పాటు చేశారు. ఒక్కో రైతు వేదికకు ఉపాధి హామీ పథకం ద్వారా రూ.22లక్షల నిధులతో పక్క రైతు వేదిక భవనాన్ని నిర్మించి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. కొంత కాలం రైతులకు అన్ని సౌకర్యాలతో పాటు సేవలందించిన వేదిక కాస్త పర్యవేక్షణ లోపంతో శిథిలావస్థకు చేరుకుంది. వేదిక ముందు పెచ్చులూడిన బండరాళ్లు, కూలిపోయిన మెట్లతో అస్థవ్యస్తంగా తయారైంది. అదేవిధంగా మూత్రశాలలు సైతం శిథిలావస్థకు చేరుకుని చెదలు పట్టి నిరుపయోగంగా మారాయి. ఇతర గ్రామాల నుండి వచ్చిన రైతులకు మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడుగా ఏఈవో కాస్త చుట్ట చూపుగా వచ్చినట్లు విధులు నిర్వహించడంతోనే వేదిక నిర్వహణ భారం గాలికి వదలడంతో పూర్తి అద్వానంగా తయారైంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి, శిథిలమైన రైతు వేదిక మరమ్మతులు చేపట్టి రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే చర్యలు తీసుకోవాలని రైతులు, స్థానికులు కోరుతున్నారు.

### ◆రైతుకు సౌకర్యాలు కల్పించాలి



**కచ్చకాయల మహేష్, సుద్దాల**

గత ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సేవలను అందించేందుకు అధునాతన హంగులతో రైతు వేదికను నిర్మించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వేదికలను వినియోగించడమే తప్ప నిర్వహణ గాలికొదిలేశారు. దీంతో వేదికలు పెచ్చులూడి పగుళ్లు చూపి శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇక మూత్రశాలలు సైతం అద్వానంగా మారాయి. ఇప్పటికైన అధికారులు రైతులకు సేవలందిస్తున్న రైతు వేదికలలో మరమ్మతులు చేయించి, సౌకర్యాలు కల్పించాలి.

### ◆వెంటనే మరమ్మతులు చేపట్టాలి



**సుంకరి పర్శరాములు, యువరైతు, సుద్దాల**

రైతులకు సేవలందించేందుకు గ్రామంలో నిర్మించిన రైతు వేదిక శిథిలావస్థకు చేరుకుంది. అధికారుల నిర్వహణ లోపంతో బండలు తేలి ప్రమాదకరంగా మారాయి. కనీస సౌకర్యాలకు కల్పనకు కూడా రైతు వేదిక నోచుకోవడం లేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో రైతులకు ఇబ్బందిగా మారింది. శిథిలావస్థకు చేరిన రైతు వేదికకు మరమ్మతులు నిర్వహించాలి.

# పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం

–జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలన



**కోరుట్ల, ప్రభాతవార్త :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ కేంద్రంలో ఉన్న శ్మశానవాటిక, డంపింగ్ యార్డ్, పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చాలని, చెత్తను సమయానికి సేకరించి శాస్త్రీయ విధానంలో నిర్వహించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చెత్త నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్ చెత్త వేరు చేసే ప్రక్రియ, చెత్త నిర్వహణ విధానం, పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై అధికారులతో చర్చించారు. చెత్తను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తూ పరిసర ప్రాంతాల్లో దుర్వాసన, కాలుష్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడుతూ, పర్యావరణానికి హాని కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కోరుట్ల పట్టణంలోని శ్మశానవాటికను సందర్శించి నీటి సౌకర్యం, అవసరమైన విద్యుత్ దీపాలు, పరిసరాల పరిశుభ్రత, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ప్రజలు ఉపయోగించే ప్రదేశం కావడంతో అవసరమైన సదుపాయాలను మెరుగుపర్చాలని, శ్మశానవాటికలో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజా పాలన – ప్రగతి కార్యక్రమం లక్ష్యాలను సాధించేందుకు పట్టణాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ , మున్సిపల్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వకులా డిజైనర్స్ బోటిక్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని అంగడి బజార్, దుర్గా థియేటర్ సమీపంలో నూతనంగా ప్రారంభించిన వకులా డిజైనర్స్ బుటిక్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి – శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన డిజైన్లతో కూడిన దుస్తులు అందుబాటులో ఉంచుతూ వ్యాపారాన్ని విజయవంతంగా నడపాలని నిర్వాహకులకు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సాయి కిరణ్, నిర్వాహకులు ఉన్నారు

# శ్రీ విజయశ్రీ రైస్ మిల్లులో భారీ ధాన్యం గోల్మాల్

⊙రూ. 4.49 కోట్ల విలువైన నిల్వల గల్లంతు ⊙యజమాని అరెస్టు ⊙వివరాలను వెల్లడించిన పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి, ప్రభాతవార్త:







రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లిలో భారీ ధాన్యం గోల్మాల్ వెలుగుచూసింది. కస్టమ్ మిల్డ్ రైస్ (సీఎంఆర్) పేరుతో ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మాయం చేసిన శ్రీ విజయశ్రీ రైస్ మిల్లుపై అధికారులు కొరడా ఝుళిపించారు. వివరాల్లోకి వెళితే, పెద్దపల్లి సుభాష్ నగర్‌కు చెందిన కొమురవెల్లి రాజేందర్ తన రైస్ మిల్లులో ప్రభుత్వ ధాన్యాన్ని నిల్వ ఉంచేందుకు టి.జి.ఎస్.సి.ఎస్.సి.ఎల్ (టీజీ ఎస్ సి ఎస్ సి ఎల్) సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. అయితే, రికార్డులను పక్కనపెట్టి ప్రభుత్వ ధాన్యాన్ని బయట విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ నెల 09న సివిల్ సప్లైస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో నాయబ్ తహసీల్దార్లు జి. రవీందర్, ఎం. మహేష్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ బి. లక్ష్మీ   మ్నారాయణ పాల్గొని నిల్వలను పరిశీలించగా, రికార్డుల ప్రకారం ఉండాల్సిన 17,406.86 క్వింటాళ్ల ధాన్యం లోటు ఉన్నట్లు గుర్తించారు. క్వింటాల్ రూ. 2,585.03 చొప్పున మొత్తం 4,49,45,043 రూపాయల విలువైన ధాన్యం మాయమైనట్లు లెక్క తేల్చారు. విచారణలో నిందితుడు రాజేందర్ వ్యక్తిగత అవసరాల కోసం అక్రమంగా ధాన్యాన్ని విక్రయించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు బియ్యంగా మార్చి తిరిగి ఇవ్వాల్సి ఉండగా, అక్రమార్జన కోసం ప్రభుత్వంపైనే మోసానికి పాల్పడిన రాజేందర్‌పై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పెద్దపల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అదుపులోకి అరెస్టు చేసినట్లు పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై జె లక్ష్మణ్ రావు గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలు

–ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ కేంద్రం ప్రారంభం –ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని, ఇట్టి సౌకర్యాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్ సెంటర్లను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రితో కలిసి గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆసుపత్రిలో మహిళల ఆరోగ్య రక్షణ కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్య సదుపాయాలను పెంచడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చని తెలిపారు. కొత్తగా ప్రారంభించిన స్కానింగ్ సెంటర్ ద్వారా గర్భిణీ స్త్రీలు, మహిళలు, ఇతర రోగులు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లకుండా స్థానికంగానే పరీక్షలు చేయించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. అలాగే హెచ్ పి వి (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సిన్ మహిళల ఆరోగ్య రక్షణలో ఎంతో కీలకమని, ఈవ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖ కేన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందుగానే నివారించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతులు, మహిళలు ఈ వ్యాక్సిన్ గురించి అవగాహన పెంచుకుని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అత్యాధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్, జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ నరేంద్ర, సివిల్ సర్జన్ డాక్టర్ అమరేశ్వర్, మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు అందుబాటులో ఉంటాం..

## ప్రభుత్వ మద్దతు ధరలు అందిస్తాం.. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద రెండోవ కాటన్ మోడల్ మార్కెట్‌గా రాష్ట్రంలో పెద్ద వ్యాపార కేంద్రంగా ఉన్న జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ఆహ్వానమేరకు గురువారం వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్) ముఖ్య అతిథిగా హజరైయ్యారు. మొదటిసారిగా చైర్మన్‌గా మార్కెట్ సమావేశానికి వచ్చిన ప్రశాంత్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న పాలకవర్గ సభ్యులు పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఆదాయం కల్గిన వ్యవసాయ మార్కెట్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ అని, మార్కెట్‌లో అనేక ప్రాంతాల నుండి నిత్యం వచ్చే రైతులకు కనీస మౌళిక సదుపాయాలు ఎప్పటికప్పుడు ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రశాంత్ సూచించారు. మార్కెట్‌కు సరుకులు తీసుకువచ్చిన రైతులు సకాలంలో అమ్మకాలు జరుపుకుని కాంటాలు జరిగి పొద్దుండగానే ఇండ్లకు తీరిగి వెళ్లిపోయేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌లో రైతులు తీసుకువస్తున్న పత్తి, వరి మక్కలు ఇతర అపరాలు ఏరోజుకు ఆరోజు మన రాష్ట్రంతో పాటు, మన సమీపాన ఉన్న ఆంధ్ర ప్రాంతంలో ఆ రోజుకు ఉన్న మార్కెట్ ధరలకు ఆధారంగా రైతులు ఎక్కడ నష్టపోకుండా ప్రభుత్వ కనీస మద్దతు ధరలకు అన్ని రకాల వ్యవసాయ ఉత్పత్తులకు కొనుగోళ్లు జరిగేల చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ మార్కెట్ పాలకవర్గానికి విజ్ఞప్తి చేసారు. ఇప్పటి వరకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు రాష్ట్రంలో మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, ఆ పేరును అలాగే కొనసాగించాలని మార్కెట్ పాలకవర్గం రైతులకు అందుబాటులో ఉండి వారికి అండగా నిలిచి మేలు జరిగేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెట్‌లో అడ్తిదారులు, ఖరీదుదారులు, మార్కెట్‌లో పనిచేస్తున్న పలురకాల హోదాలలో ఉన్న దడ్వాయిలు, హామాలీలు, బట్టిపోత, చాటపోత, గుల్లపోత కార్మికులు సమన్వయంతో ఉండి మార్కెట్‌కు వచ్చిన రైతులను గౌరవప్రదంతో చూడాలని మార్కెట్‌లో ఎప్పుడైన సమస్యలు ఉత్పన్నమైతే.. అందరు సమిష్టిగా ఉండి, సమారస్యంగా సమస్య పరిష్కారానికి మార్కెట్ చైర్మన్, పాలకవర్గ సభ్యులతో కలిసి పరిష్కరించుకోవాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి రాజ, మార్కెట్ డైరెక్టర్లు, అధికారులు పలువురు పాల్గొన్నారు.




# కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్‌రెడ్డిని సన్మానించిన..

## టిపిసిసి ఎస్సి సెల్ నేత దొంత రమేష్ హుజురాబాద్ అభివృద్దికి చేయుతనివ్వండి..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

గత రెండు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారునిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న వేం నరేందర్‌రెడ్డి ఇటీవల రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికకావడంతో గురువారం ఉదయం హుజురాబాద్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత టిపిసిసి ఎస్సి సెల్ మాజీ కార్యదర్శి, తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ సంధానకర్త దొంత రమేష్ ఆధ్వర్యంలో పలువురు నేతలు వేం నరేందర్‌రెడ్డి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి పట్టువస్త్రాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి లడ్డు ప్రసాదం అందజేసారు. ఈ సందర్భంగా దొంత రమేష్ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి పలు విజ్ఞప్తులు చేసారు. హుజురాబాద్ నియోజకవర్గం గడిచిపోయిన 10సంవత్సరాల కాలంలో నిరాధరణకు లోనయిందని, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల అభివృద్దికి మీ ఆశీస్సులు అందజేయాలని రమేష్ విజ్ఞప్తి చేసారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఇచ్చిన వాగ్ధానాలకు కట్టుబడి ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రభుత్వ సలహాదారునిగా మీరిచ్చిన సలహాలు, సూచనలు, మీరు తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వన్నె తీసుకువచ్చాయని దొంత రమేష్ ఆయనకు విన్నవించారు. ఇప్పుడు రాజ్యసభ్యునిగా ఎన్నికావడం రాష్ట్ర ప్రజల అదృష్టమని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విశేషమైన సేవలు చేయాలని కోరుకుంటున్నట్లు దొంత రమేష్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మటి వెంకన్న, యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్, బండ నవీన్, గంట కిరణ్‌రెడ్డి, చింతల నరేష్, జడల శ్రీకాంత్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



## హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీ సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్న.. ఇద్దరు చైర్మన్లు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఇటీవల హుజురాబాద్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌గా రొంటాల సుహాసిని, జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్) గురువారం కరీంనగర్ కలెక్టర్ ఆడిటోరియంలో జరిగిన ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అంజలి, ముంతాజ్ అలీ (జావిద్)లతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాకు రెండు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోతున్న ప్రణాళికల గూర్చి మున్సిపల్ చైర్మన్‌లు మొలుగు ప్రశాంత్‌కుమార్, రొంటాల సుహాసినిలు కలెక్టర్‌కు విన్నవించారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల అభివృద్దికి సంపూర్ణ సహకారం అందజేస్తామని కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు. 99రోజులు ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ఏరోజుకు ఆరోజు అన్ని వార్డుల పరిధిలో విజయవంతం చేయాలని, ప్రజాసమస్యలను పరిగణలోకి తీసుకుని నిబంధనలకు లోబడి అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ చిత్రామిశ్రా రెండు మున్సిపాలిటీల చైర్మన్‌లకు సూచించారు. రెండు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులు 99రోజుల కార్యక్రమాల వివరణల పట్ల జిల్లా కలెక్టర్, అధికారులు సంతృప్తి వ్యక్తం చేసారు.




## మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో జనరేటివ్ ఏఐపై 15 రోజుల వర్క్‌షాప్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫోసిస్ వారి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు 'జనరేటివ్ ఏఐ' అనే అంశంపై 15 రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ధనుష్ మాట్లాడుతూ, కళాశాలలో కల్పించిన అత్యాధునిక



సౌకర్యాలను అభినందించారు. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులందరూ సర్టిఫికేషన్ కోర్సులో ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆయన ప్రశంసించారు. కళాశాల చైర్మన్ ఎడవెల్లి నవీన్ మాట్లాడుతూ, మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు మెరుగైన లేబరేటరీ సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఎ.నవత మాట్లాడుతూ, ఇటువంటి సుదీర్ఘ వర్క్‌షాపుల వల్ల విద్యార్థుల నైపుణ్యాలు గణనీయంగా మెరుగుపడతాయని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ, 100!! ప్లేస్‌మెంట్ లక్ష ్యంగా అత్యుత్తమ ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని, ఇందులో భాగంగానే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అధిక ప్రాముఖ్యత ఇస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్స్ ఆఫీసర్ పి.పవన్ కుమార్, ఎంబీఏ విభాగాధిపతి మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ కన్నం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రికల్ విభాగాధిపతి కామణి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన తాగునీటి కోసం చర్యలు........

### 7వ వార్డు కౌన్సిలర్ ఉట్లా వరప్రదీప్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా 7వ వార్డులో అమృత్ సాగర్ 2.0 పథకం కింద కొత్త తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పనులు ప్రారంభించారు. ఈ పనులను 7వ వార్డు కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్ స్వయంగా పరిశీలించారు. నీటి సరఫరా ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి ప్రాంతాన్ని సందర్శించి పైప్‌లైన్ వేయించే పనులను దగ్గరుండి పర్యవేక్షి ంచారు. ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఈ పైప్‌లైన్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. పట్టణంలో తాగునీటి సమస్యలు లేకుండా చూడటానికి మున్సిపల్ యంత్రాంగం కృషి చేస్తున్నదని, అమృత్ సాగర్ 2.0 పథకం ద్వారా నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నీటి సరఫరా ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

### పెద్దకల్వలలో గ్రామ సభ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష ్యమని పెద్దకల్వల సర్పంచ్ నర్ల కనకమ్మ పోలరాజు అన్నారు. పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో గ్రామ సభ ద్వారా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం పాలకవర్గం కృషి చేస్తోంది. సర్పంచ్ నర్ల కనకమ్మ పోలరాజు, ఉప సర్పంచ్ పర్స లక్ష్మీ ్మ శంకర్ గురువారం సమక్షంలో జరిగిన సభలో ఉపాధి హామీ నిధుల నిలిపివేత గురించి ప్రధానంగా చర్చించారు. విద్య, వైద్యం, త్రాగునీటి వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని సభ తీర్మానించింది. ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి సమస్యలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గం సానుకూలంగా స్పందించింది. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



## కార్మికులకు వేతనాలు పెంచాలి.....

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట రైస్ మిల్ యాజమాన్యాలు కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. జమ్మికుంట రైస్ మిల్ యాజమాన్యాలు కార్మికులకు వేతనాలు పెంచి నూతన ఒప్పందం చేయాలని జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్



మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా రైస్ మిల్ ఆపరేటర్లు, కార్మికులకు వేతనాలు పెంచాలని గత సంవత్సరం క్రితమే అగ్రిమెంట్ కాల పరిమితి ముగిసిపోయినప్పటికీ యజమాన్యాలను రెండు మూడు సార్లు సంప్రదించిన వేతన ఒప్పందం చేయడంలో తాత్సరం చేస్తున్నారని, దాటవేత ధోరణితో మాట్లాడుతున్నారని, ప్రభుత్వ విధానాలతో రైస్ మిల్ ఇండస్ట్రీ కుంటు పడుతుంటే, యజమాన్యాలు మాత్రం కార్మికుల వేతనాలకు ముడిపెడుతున్నారని తెలిపారు. వ్యాపార లాభనష్టాలకు కార్మికులు బాధ్యులు కారని కనీస అవసరాలు తీర్చుకునేందుకు నెలవారి జీతాలకు పనిచేస్తున్నారని అలాంటిది గత సంవత్సర కాలంగా అగ్రిమెంట్ గడువు ముగిసినప్పటికీ నూతన అగ్రిమెంట్ చేయడం లేదని వెంటనే స్పందించి యజమాన్యం చొరవ తీసుకొని యూనియన్ తో చర్చలు జరిపి కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, లేనియెడల రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్ల యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు ఆడెపు రాజనర్సు, మండల అధ్యక్షులు బైరం సమ్మయ్య, కార్యదర్శి గడ్డం శోభన్, కమిటీ సభ్యులు ఇలందుల సమ్మయ్య, మొగిలి, ఎండి అఫ్జల్, బిక్షపతి, వేణు, ప్రసాద్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## రైతులతో వ్యవసాయ శాస్త్రవేత్తలు చర్చా గోష్టి...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో గురువారం ఆత్మ వారి సౌజన్యంతో రైతులతో శాస్త్రవేత్తల చర్చాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రైతులతో ప్రస్తుతం ఉన్న నూతన వంగడాల



గురించి, ఆయిల్ పామ్ పంట గురించి, ఉద్యానవన పంటల గురించి, పంటలలో వచ్చే వివిధ చీ డపీడల నివారణ గురించి చర్చించినట్లు తెలిపారు. రైతుల యొక్క సమస్యలను రైతు వారీగ చర్చిస్తూ, వారి సమస్యలపై పరిష్కార మార్గాలను చెపుతూ, మరికొన్ని వాటిపై అధికారులకు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మ పిడి చత్రునాయక్ , హుజురాబాద్ వ్యవసాయ సంచాలకులు సునీత , కె వి కె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వెంకటేశ్వర రావు , హెచ్ ఓ మంజువాణి , కె.వి.కె శాస్త్రవేత్తలు, ఆత్మ సిబ్బంది , కరీంనగర్, మానకొండూల్ డివిజన్ ల నుండి 30 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై మార్కెట్ పాలకవర్గ సాధారణ సమావేశం...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట కాటన్ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అధ్యక్షతన గురువారం అభివృద్ధి పనులపై పాలక వర్గ సాధారణ సమావేశం నిర్వహించారు. మార్కెట్ పలు అభివృద్ధి అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. డిసెంబర్ 2025, జనవరి 2026 , ఫిబ్రవరి 2026 మాసముల ఆదాయ వ్యయములపై సమీక్ష నిర్వహించారు. 2026-27 సంవత్సరానికి సంబందించిన బడ్జెట్ ఆదాయ,



వ్యయముల అంచనాలను సమీక్షి ంచి ప్రతిపాదనలను ఆమోదము కొరకు పంపడం జరిగిందన్నారు. పాత మార్కెట్ , పత్తి మార్కెట్ కాంపౌండ్ వాల్ నిర్వహణ కొరకు అంచనాలు తయారు చేయించి బడ్జెట్ ఆమోదము కోసము ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. పత్తి మార్కెట్ నందు సి.సి రోడ్లు , నిర్వహణ. కొరకు అంచనాలు తయారు చేయించి బడ్జెట్ ఆమోదము కోసము ప్రతిపాదనలు పంపించామన్నారు. పాత మార్కెట్ , పత్తి మార్కెట్, చెక్ పోస్ట్ నందు సిసి కెమరాలు ఏర్పాటు చేయుట కొరకు అంచనాలు తయారు చేయించి బడ్జెట్ ఆమోదము కోసము ప్రతిపాదనలు పంపించడం జరిగిందని మార్కెట్ చైర్పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కార్యదర్శి ఎన్. రాజా , వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్, రాజేశ్వర రావు, ఎగ్గెటి సదానందం, సురేష్, దీక్షి త్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, శ్యామ్ కుమార్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మను అనుసంధానించే గొప్ప జీవన విధానం.... యోగా

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త;*

యోగ అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, ఇది శరీరం, మనస్సు, ఆత్మను అనుసంధానించే ఒక గొప్ప జీవన విధానం అని, సంపూర్ణ ఆరోగ్యానికి దివ్య ఔషదం అని యోగా గురువు మొగిలయ్య అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు యోగా శిక్షణ శిబిరం జరిగింది. ఈ శిబిరంలో ఆయన వాలంటీర్లకు, విద్యార్థులకు యోగా యొక్క గొప్పతనం, యోగ వల్ల మనకు కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం పిల్లలచే యోగ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మిషన్ సంగీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ జానపాటి సరళ, ఝాన్సీ రాణి, ప్రాథమిక హైస్కూల్ ఇంచార్జి, హెడ్ మాస్టర్ సురేందర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రజిని, పరాంకుశం సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ భూమి పూజ

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గురువారం రోజున భూమి పూజతో పాటుగా రెండు వివో



బిల్డింగ్ ల నిర్మాణ పనులు కూడా ప్రారంభం చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఎంపిడివో టి విజయ్ కుమార్, ఎంపీవో ఎండీ ఖాజా మొయినుద్దీన్, ఏ ఈ నిరంజన్ రెడ్డి, ఉప సర్పంచ్ గీట్ల తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్, ముది మాణిక్యం సర్పంచ్ బోయిని రమేష్, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్షి ్మ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీచుపల్లి సర్పంచ్ ఎందరికో ఆదర్శం....

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి గ్రామ సర్పంచ్ పీచు సత్యనారాయణరెడ్డి గ్రామానికి అందిస్తున్న సేవల్ని చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ గ్రామస్తులు అభిమానాన్ని చూరగొంటున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు చూస్తే తమ ఐదేళ్ల పరిపాలన సమయంలో తమ స్వంత ఖర్చులతో గ్రామంలో ఆడపిల్ల జన్మించిన కుటుంబానికి 5116, ఆడపిల్ల వివాహానికి 5116, గ్రామంలో ఎవరైనా చనిపోతే వారి దహన





సంస్కారాల నిమిత్తం కూడా 5116 రూపాయల చొప్పున హామీల్లో భాగంగా అందిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం రోజు జరిగిఆవేటి లావణ్యరాజు గార్ల ప్రథమ పుత్రిక అంజలి వివాహంలో 5116 రూపాయలు పెళ్లి కూతురుకు సర్పంచ్ అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ పీచు సత్యనారాయణ రెడ్డి, ఉపసర్పంచ్ దెంచనోజు సదానంద చారి, వార్డు సభ్యులు యాళ్ళ జనార్ధన్ రెడ్డి, పీచు మోనిక రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గడ్డం ఎల్లారెడ్డి, గ్రామస్తులు సార్తిక్ రెడ్డి, శ్రీకాంత్, రఘుపతి తదితరులు పాల్గొన్నారు. గ్రామానికిప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలతో పాటుగా, గ్రామ అభివృద్ధి తో పాటుగా ఇలా స్వంత ఖర్చుతో సర్పంచ్ మూడు రకాల ప్రోత్సాహిల్ని డబ్బు రూపంలో గ్రామ ప్రజలకు అందజేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిగురుమామిడి మండలంలోని 17 గ్రామాలకు వీరు ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను ..సర్పంచి పీచు సత్యనారాయణరెడ్డి నా మీద ఉన్న నమ్మకంతో పీచుపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్ల పరిపాలనలో గ్రామ అభివృద్ధి ప్రధాన ఎజెండా గా పనిచేస్తానని ప్రభాతవార్త ద్వారా అంటున్నారు. గ్రామ సమస్యలు తన దృష్టికి నేరుగా తీసుకురావాలని కోరుతున్నారు.

## ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

*చిగురుమామిడి, ప్రభాత వార్త :*

చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామంలో కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేసిన నిధులతో శనివారం రోజున సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పీచుపల్లి గ్రామ సర్పంచ్ పీచుసత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ దెంచనోజు సదానంద చారి, పంచాయతీ కార్యదర్శి శమరాణి, వార్డు మెంబర్స్ యాళ్ళ జనార్దన్ రెడ్డి, పీచు మోనిక రెడ్డి, ఎనగందుల సంపత్, పార్నంది వెంకటేష్, చిగురుమామిడి బీజేపీ మండల్ పార్టీ అధ్యక్షులు పోలోజు సంతోష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ బుద్ధార్తి మహేందర్, పీచు రాజిరెడ్డి, కాంట్రాక్టర్ అచ్చ రవీందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీ టీచర్ శైలజకు గౌరవ డాక్టరేట్

## -విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిన శైలజ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విధులు నిర్వహిస్తున్న పీజీసీఆర్‌టీ ఎకనామిక్స్ అధ్యాపకురాలు డాక్టర్ నేరెళ్ల శైలజ గౌరవ డాక్టరేట్ సాధించి విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచారు. కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ పర్యవేక్షణలో ఆహార,ఆహారేతర పంటల ఆర్థిక విశ్లేషణ" అంశంపై పరిశోధన చేసి ఆమె డాక్టరేట్ పట్టా అందుకున్నారు.సామాన్య గీత కార్మిక కుటుంబంలో జన్మించిన శైలజ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకుని, ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ పరిశోధన కొనసాగించి డాక్టరేట్ సాధించడం విశేషమని అధికారులు తెలిపారు. ఆమె కృషి, పట్టుదల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పెద్దపల్లి జిల్లా జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ జి. కవిత పేర్కొన్నారు. కేజీబీవీ సుల్తానాబాద్‌లో ఇలాంటి ప్రతిభావంతమైన అధ్యాపకురాలు ఉండడం విద్యాసంస్థకు గర్వకారణమని స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్న తెలిపారు. డాక్టరేట్ సాధించిన సందర్భంగా జి.ఈ.సి.ఓ జి. కవిత, స్పెషల్ ఆఫీసర్ స్వప్నతో పాటు ఉపాధ్యాయ బృందం డాక్టర్ నేరెళ్ల శైలజను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని శైలజ సాధనపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా ఆమెను అభినందిస్తూ ఆమె విజయాన్ని తమకు స్ఫూర్తిగా తీసుకుంటామని తెలిపారు.

# గీత కార్మికులకు శుభవార్త

## హైదరాబాద్ నీరా కేఫ్ నిర్వహణకు బిడ్ల ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**తెలంగాణ రాష్ట్రంలోని గీత కార్మికుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నీరా' విక్రయాల ప్రక్రియలో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించి!!ననీరా కేఫ్ భవన సముదాయాన్ని లీజు ప్రాతిపదికన నిర్వహించేందుకు ప్రభుత్వం బిడ్లను ఆహ్వానిస్తోంది.తెలంగాణ కల్లు గీత కార్మిక ఆర్థిక సంస్థ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం. రాష్ట్రంలోని గౌడ వృత్తికి చెందిన 01.01.2026 నాటికి నమోదై!!నగీత కార్మికుల సహకార సంఘాలు ఈ బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు అర్హులు.ఈ లీజులో భాగంగా నీరా కేఫ్‌తో పాటు, నీరా ప్రాసెసింగ్ యూనిట్లు, దానికి సంబంధించిన మెషినరీ, శుభకార్యాల కోసం బ్యాంకెట్ హాల్ ,7 వాణిజ్య దుకాణాల నిర్వహణ బాధ్యతలను సంఘాలకు అప్పగించనున్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి. సునీ!!తమాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన నీరాను ప్రోత్సహిస్తూ,గీత కార్మికులకు ఉపాధి కల్పించడమే ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశమని తెలిపారు.జగిత్యాల జిల్లాలోని ఆసక్తి గల గీత కార్మిక సహకార సంఘాలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కోసం డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. టి జి టి టి సి ఎఫ్ సి .కం వెబ్సైట్ను సందర్శించాల్సిందిగా ఆమె కోరారు.

# సిసి రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్

**రామగిరి ప్రభాతవార్త:** రామగిరి మండలంచందనపూర్ గ్రామంలో గురువారం సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈజీఎస్ నిధులతో 10 లక్షల రూపాయల తో సిసి రోడ్డు కోసం నిధులు మంజూరు కాగా ఈ పనులను ప్రారంభించడం జరిగిందని దీంతో గ్రామంలో రోడ్డు రవాణా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ముఖ్యంగా గ్రామంలో మెరుగైన రోడ్డు రవాణా కోసం ఈ నిధులు మంజూరు చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు టీపీసీసీ కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ కన్వీనర్ పేరాల మహేశ్వర్ రావు, పంచాయతీ కార్యదర్శిసునీల్, ఉపసర్పంచ్ రజిత రామచందర్, వార్డుమెంబర్ లు పాల్గొన్నారు.



# జగిత్యాల హోటళ్లపై పౌరసరఫరాల శాఖ దాడులు

## 22 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు సీజ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**హైదరాబాద్ పౌరసరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలో పౌరసరఫరాల శాఖ అధికారులు గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు.వాణిజ్య అవసరాలకు అక్రమంగా గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను వాడుతున్నారన్న సమాచారంతో పట్టణంలోని పలు హోటళ్లు,రెస్టారెంట్లలో ఈ దాడులు చేపట్టారు.ఈ ఆకస్మిక తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న సుమారు!!22 గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లను!!అధికారులు గుర్తించి,వాటిని వెంటనే సీజ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి!!ఎస్. జితేందర్ రెడ్డి!!మాట్లాడుతూ సామాన్య ప్రజలకు సబ్సిడీపై అందజేస్తున్న డొమెస్టిక్ సిలిండర్లను వ్యాపార,వాణిజ్య అవసరాలకు వాడటం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.నిబంధనలు అతిక్రమించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా,క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.ఈ తనిఖీల్లో జిల్లా పౌరసరఫరాల అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# మోసం చేసిన కేసులో కోర్ట్ శిక్ష విధింపు

**వేములవాడ రూరల్ :ప్రభాతవార్త** వేములవాడ రూరల్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోసం చేసిన కేసులో నిందితులకు కోర్టు శిక్ష విధించినట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. హన్మాజిపేట గ్రామానికి చెందిన కనపర్తి నారాయణ, 2006 వ సంవత్సరంలో వెగ్గలం రవికాంత్ మరియు దేవరపల్లి సంజీవ రెడ్డి అనే వ్యక్తులు"ఉషా ఎయిర్‌లైన్స్ ప్రైవేట్ లిమిటెడ్" అనే సంస్థను స్థాపించామని చెప్పి, డైరెక్టర్ కోటా కింద షేర్లు తీసుకుంటే మూడు సంవత్సరాల్లో పెట్టుబడిని మూడు రెట్లు చేస్తామని నమ్మించి మోసం చేశారు. వారి మాటలు నమ్మి ఫిర్యాదుదారు సహా 24 మంది రైతులు అప్పులు చేసి మొత్తం రూ.27,00,000/ పెట్టుబడి పెట్టారు.గడువు పూర్తైన తర్వాత డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగినప్పటికీ నిందితులు వివిధ కారణాలు చెప్పి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసినట్లు ఫిర్యాదు అందడంతో వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నెం. 204/2014 కింద ఐపీసీ సెక్షన్ 420 r/w 34 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేయగా, వేములవాడ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. జ్యోతిర్మయ్ గారు విచారణ అనంతరం నిందితులు వెగ్గలం రవికాంత్ మరియు దేవరపల్లి సంజీవ రెడ్డిలకు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.50,000/ చొప్పున జరిమానా మరియు ఫిర్యాదు దారుడికి ఇద్దరు నిందితులనుండి చెరొక రూ.1,00,000/ మొత్తం గా రూ.2,00,000/ పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు.ఈ కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ పి. విక్రాంత్ గారు సమర్థవంతంగా వాదనలు వినిపించారు. దర్యాప్తు అధికారిగా వేములవాడ రూరల్ సీఐ శ్రీ సి హెచ్. దేవారెడ్డి గారు వ్యవహరించారు. వేములవాడ రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి హెచ్ వెంకట్రాజం పర్యవేక్షణలో కేసు దర్యాప్తు జరిగింది. కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ గా పి.సి. 414 బి. రమేష్ మరియు సిఎంఎస్ ఎస్ఐ శ్రీ కె. శ్రావణ్ (ఆర్ఎస్ఐ ఆఫ్ పోలీస్) గారు ప్రాసిక్యూషన్ తరఫున సహకరించి నిందితులకు శిక్ష పడేలా మరియు బాధితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేసినందుకు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

## ఎంపీడీవో శైలజ రాణి

**రామగిరి ప్రభాతవార్త** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రోడ్డుపై వ్యర్థాలను పడేస్తే కఠిన చర్యలు తప్పవని రామగిరి ఎంపీడీవో బద్రి శైలజ రాణి అన్నారు. గురువారం రామగిరి మండలం పన్నూరు గ్రామపంచాయతీలో ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆమె పాల్గొని , మాట్లాడారు. గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద మొత్తంలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే దుకాణదారులు, మాంసం మరియు చేపలు అమ్మేవారు, ఫంక్షన్ హాల్ యజమానులు వ్యర్థాలను రోడ్లపై వేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతుందని, దీని వల్ల ప్రజలు రోగాల బారిన పడాల్సి వస్తుందని, ప్రతీ షాప్ యజమానులు, హోటళ్ల లో వ్యర్థాలను చెత్త బుట్టలో సేకరించి, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని సూచించారు.నిభందనలు పాటించని యజమానులకు గ్రామ పంచాయతీ ద్వారా ఫైన్ వేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం గ్రామంలోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పెడుతున్న భోజనం వంట గదిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను మంచిగా చదివి 100!! ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

## ప్రభుత్వం 62 కోట్ల నిధులు మంజూరు

## పన్నుల వసులులో పాలకవర్గం సహకరించాలి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







జగిత్యాల మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని ఇప్పటికే ప్రభుత్వం 62 కోట్లు మంజూరు చేసిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన.. మున్సిపల్ బడ్జెట్ సమావేశము ఈరోజు మున్సిపల్ సమావేశ మందిరములో ఏర్పాటు చేయడం జరిగినది.ఇట్టి సమావేశము నకు ముఖ్య అతిథిలుగా జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ .. మరియు జిల్లా స్థానిక సంస్థల ..అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా శాసన సభ్యులు మాట్లాడుతూ జగిత్యాల మున్సిపాలిటి అభివృద్దే లక్ష్యముగా కృషి చేయడం జరుగుతుందని అందులో భాగముగా తెలంగాణ లోనే ఎ మున్సిపాలిటిలో లేని విధముగా యు ఐ డి ఎఫ్ స్కీం ద్వారా జగిత్యాల మున్సిపాలిటికి అత్యధికముగా 62 కోట్లు మంజూరు చేయించడం జరిగినదని మరియు అలాగే టి యు ఎఫ్ ఐ డి సి స్కీం క్రింద నిధులు మంజూరు చేయించడం జరిగినదని తెలిపారు. జగిత్యాల మున్సిపాలిటిలో ప్రణాళిక బద్దముగా బావితారలను దృష్టిలో ఉంచుకొని సహజ వనరులు, చెరువులు మరియు కుంటలను పరిరక్షిస్తు అభివృద్ధి పనులు చేస్తూ జగిత్యాల అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని కొనియాడారు. అలాగే మున్సిపాలిటికి రావలసిన పన్నులను సకాలములో వసూలు చేయాలని అందుకు పాలక వర్గం కూడా సహకరించాలని తెలిపారు. అదనపు కలెక్టర్, జగిత్యాల మాట్లాడుతూ ప్రాధాన్య క్రమములో నిధులు వెచ్చిస్తూ జగిత్యాల మున్సిపాలిటిని అభివృద్ధి పరచాలని, పన్నుల వసూళ్ళ యందు కూడా సహకరించాలని జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పచ్చదనం మరియు పరిశుభ్రమైన జగిత్యాల లక్ష్యంగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను రూపొందించినట్లు మరియు శాసన శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ సహకారముతో మా పాలకవర్గం జగిత్యాలను అభివృద్ధి పథములో ముందుకు తీసుకెళ్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశంలో గౌరవ కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ హెచ్ఎం స్పందన, అకౌంట్స్ ఆఫీసర్ గణేష్, ఆనంద్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ ఎ ఈ లు అనిల్, లక్ష్మి, ఎ ఓ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కంపెనీ ప్రతిష్టను రాజకీయాలకు బలి చేయొద్దు

## బిజెపి జిల్లా నాయకుడు శ్రీనివాస్ పటేల్

రామగిరి ప్రభాతవార్త:



సింగరేణి కంపెని ప్రతిష్టను రాజకీయాలకు బలిచేయద్దని, కంపెనీ భవిష్యత్తుతో ఆటలాడద్దని బిజెపి జిల్లా నాయకుడు మొలుమూరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. గురువారం రామగిరి మండల కేంద్రంలో ఆయన సమావేశంలో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రానికి ఆర్థికంగా ఎంతో కీలకమైన సింగరేణి కంపెనీను కొందరు రాజకీయ నాయకులు మరియు అధికారులు రాజకీయ వేదికగా మార్చడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందనీ ప్రస్తుతం కొంతమంది అధికారుల వ్యవహార శైలి చూస్తే జీఎం కార్యాలయాలు ప్రభుత్వ కార్యాలయాలుగా కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లా మారుతున్నాయనే భావన కలుగుతోందనీ,కొంతమంది అధికారులు ప్రజా ప్రతినిధులకు సేవ చేయాల్సిన స్థితిలో కాకుండా పాలేరుల్లా పనిచేస్తూ కంపెనీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన పాఠశాల బస్సు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రములో ఉన్న శ్రీవాణి పాఠశాల బస్సు గురువారం ఉదయం తిప్పాపూర్ శివారు పొలాల్లోకి దూసుకెళ్లినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఉదయాన్నే మండల కేంద్రంలోఉన్న బస్సు తిప్పాపూర్ గ్రామములోఉన్న విద్యార్థులను పాఠశాలకు తరలిస్తున్న సమయములోగ్రామ శివారు వద్ద ఒక్క సారిబస్సు పొలాల్లోకి వెళ్ళడముతో అందులో ఉన్న విద్యార్థులు భయాందోళనలకు గురి అయ్యారు. యాజమాన్యం ఒత్తిడి వల్లే డ్రైవర్ వేగంగా బస్సు నడపడం ఒక కారణమని స్థానికులు విమర్శించారు. బస్సుల కొరత కారణమని, ఒక్క బస్సు మాత్రమే రెండు మూడు ట్రిప్పులు తిప్పడం ప్రమాదాలకు కారణమంటున్నారు. అయితే



మండల కేంద్రానికి పిల్లలను తరలిస్తున్న సమయములో రోడ్డు పక్కన కూర్చొని ఉన్న మహిళా ఒక్క సారి లేచి నిలబడి బస్సును ఆపే ప్రయత్నములో ప్రమాదం జరిగిందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఆలస్యం అయినా విద్యార్థులను భద్రంగా ఇండ్లకు తరలించే భాధ్యత యాజమాన్యం పైనే ఉంటుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు

## కొనసాగుతున్న రెండో రోజు సమ్మె

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :




విద్యుత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని చేస్తున్న సమ్మె గురువారం రెండో రోజు చేరుకుంది. అన్ని క్యాడర్ లలో గల ఉద్యోగులకు తక్షణమే ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఇచ్చిన కారుణ్య నియామకాలను, రెగ్యులరైజ్ చేయాలన్నారు. సెస్ పరిధిలో గల కార్మికులకు ఉద్యోగులకు ఫిక్స్డ్ ట్రావెలింగ్ అలవెన్స్ గతంలో చెల్లించేవారని, ప్రస్తుతం ఇవ్వడం లేదని వాటిని మళ్లీ పునరుద్ధరించాలన్నారు . ప్రతి ఉద్యోగికి నాణ్యమైన రక్షణ పరికరాలు అందించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పదవ తరగతి వీడ్కోలు వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: పట్టణంలోని అంబేద్కర్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థుల వీడుకోలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 15వ వార్డు కౌన్సిలర్ కూర భాగ్యలక్ష్మి  ్మ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పదవ తరగతి ఫైనల్ ఎగ్జామ్స్ రాయబోతున్న ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులకు ఎగ్జామ్స్, ప్యాడ్స్, పెన్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూర శ్రీధర్, వార్డు అధ్యక్షులు గొట్టే అంజయ్య, దేవేంద్ర, మెట్ట రాజ్, సిరిగిరి పద్మారాణి మురళీమోహన్, అజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయం

శాయంపేట, మార్చి 12 (ప్రభాతవార్త):

గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష  ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం శాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులు, ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రజలు ఆరోగ్యంపై నిరక్ష  ్యం చేయకుండా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. .ఈ మెగా హెల్త్ క్యాంపులో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయికృష్ణ ఆరుగురు స్పెషలిస్ట్ లు స్త్రీ వైద్య నిపుణులు డా,, అక్షర, పిల్లల వైద్య నిపుణులు, డా,, పూజా, కంటి వైద్య నిపుణులు డా,, ఆఫీన్, ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్, దంత వైద్య నిపుణులు డా,, అనిల్, జనరల్ మెడిసిన్ డా,, మనితేజ తోపాటు వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ

### నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు

హన్మకొండ బ్యూరో. మార్చి 12(ప్రభాత వార్త.)

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం ఈనెల 12 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించారు. గతంలో డా.వన్నాల వెంకటరమణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. కాగా, తన సేవలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వి.రామచందర్ రావు గారికి, రాష్ట్ర నాయకులకు, జాతీయ బీజేపీ నాయకత్వానికి వెంకటరమణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా.వన్నాల వెంకట రమణ బాల్యం నుండి స్వయంసేవక్, శ్రీ గురుకుల విద్యాలయం, మహేశ్వరం, నర్సంపేటలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించినారు. తన 910 వ తరగతి లో ముఖ్య శిష్యక్ గా, హై స్కూల్ రోజుల్లో వర్గల్లో ఆర్ఎస్ఎస్ శిబిరాలకు హాజరయ్యేవారు. వెంకటరమణ తండ్రి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు గారు, బీజేపీ మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఉన్నారు. జన సంఘ్ తదనంతరం.. బీజేపీలో ఉండి ఒక పర్యాయం వర్ధన్నపేట ఎమ్మెల్యేగా సేవలందించినారు. రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలోని ప్రజలతో మమేకమై బీజేపీ ప్రతీ కార్యకర్తతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని వెంకటరమణ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావును కలసి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ వన్నాల వెంకటరమణ. పార్టీ అధికార ప్రతినిధిగా నియమించినందులకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు గారిని కలసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలి

హనుమకొండబ్యూరో: మార్చి 12(ప్రభాత వార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్య చరణ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమం పై గ్రామీణ, పట్టణ ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ రవి, ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వందేమాతరం, జయ జయహే తెలంగాణ గీతాలను ఆలపించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన సర్పంచ్, కౌన్సిలర్లతో పాటు జి డబ్ల్యూ ఎం సి కార్పొరేటర్లకు 99 రోజుల కార్యాచరణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన ప్రణాళిక కార్యక్రమంలో పది అంశాలతో 99 రోజుల కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో ఇది మొదటి శిక్షణ కార్యక్రమం అని పేర్కొన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో ప్రజా ప్రతినిధులు ముందుకు నడపాలన్నారు. గ్రామపంచాయతీలను ఆదర్శంగా సర్పంచులు తీర్చిదిద్దాలని ఆకాంక్షి  ంచారు. అదేవిధంగా మహిళా సర్పంచులు మిగతా మహిళలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు . గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రకృతి వనాలు బాగుండాలన్నారు. అంగన్వాంచులు కృషి చేయాలన్నారు. గ్రామపంచాయతీలకు ముఖ్య ఆదాయ్ కుమార్, జడ్పీ సీఈవో శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లాలోని ఆయా గ్రామాల సర్పంచులు, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు, జిడబ్ల్యుఎంసి కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు వి బి ఆర్ ఫౌండేషన్ సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని దాచారం ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు విబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వాడే భాస్కర్ రెడ్డి గురువారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్లు అందించారు. వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లోఉత్తీర్ణులై ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు గ్రామానికి పేరు తేవాలని ఆకాంక్షి  ంచారు. అదే విధంగా ఉపాధ్యాయుల సూచన మేరకు శిథిలావస్థలోఉన్న ల్యాబ్, లైబ్రరీ గదుల మరమ్మతులు త్వరలో చెప్పడతామన్నారు. ఈ కార్యక్ర మంలోపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి, గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు, ఉప సర్పంచ్ అనిత విక్రం, వాడే దేవరెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర యూత్



## కార్యనిర్వహక అధ్యక్షులుగా మనోహర్

ముస్తాబాద్ ప్రభాత వార్త:

బీసీ సాధికారిక సంఘం యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మేన్గని మనోహర్ ను నియమించారు. ఈ నియామకాన్ని బీసీ సాధికారిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, పొలస నరేందర్ ఆధ్వర్యములో నియమించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇంత పెద్ద పదవి బాధ్యతను ఆప్పగించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాలను ఏకము చేస్తూ బీసీ హక్కుల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. బీసీ డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు, ఎస్సీ, ఎస్టి లను కలుపుకొని ఉద్యమము చేపడతామని అన్నారు.

## ఐసీసీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ పర్వదిన మాసం పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని జామా మజీదులో గురువారము సాయంత్రము ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఐసీసీ యూత్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జామా మసీద్ ఇమామ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ యాసీన్ రవుఫ్ పాషా, మహమ్మద్ నవీన్ అలీ, మహమ్మద్ మోయిజ్ ఖలీల్, రిజ్వాన్ ఖాన్, షైబాజ్ తబ్రేజ్, అజీమ్ లతోపాటు ఉపవాస దీక్ష సహోదరులు పాల్గొన్నారు.

